సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
బుధవారం 11 సెప్టెంబర్ 2024 : పేజీలు 8

# ఆపద సమయంలో అండగా ఉందాం

## వరద ముంపు ప్రాంతాలలో సహాయక చర్యల్లో కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి



కమలాపురం మేజర్‌న్యూస్: విజయవాడ జక్కంపూడి వరద ప్రాంతాల్లో జరుగుతున్న సహాయక చర్యలలో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి పాల్గొన్నారు వరద ప్రాంతాలలో జరిగిన నష్టాన్ని ప్రజలను అడిగి తెలుసుకుంటూ పలు విధులలో పర్యటిస్తూ, ప్రభుత్వం నుండి నిత్యావసర సరుకులు, ఆహారం, మెడిసిన్స్ అందుతున్నాయా లేదా అని ప్రజల ద్వారా తెలుసుకుంటూ, పర్యటిస్తున్నారు అక్కడే ఉన్న అధికారులతో సమన్వయం చేసుకుంటూ, ప్రజలందరికీ సహాయం అందేలాగా చేస్తూ, ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుంది అని, భయపడాల్సిన అవసరం లేదని, ప్రజలకు భరోసానిచ్చారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఊహించని రీతిలో వరద ప్రభావం ఎక్కువైందని దానిద్వారా పలుకలను నీరు రావడం ప్రజలకు తీవ్ర ఆశోకంగా మారిందన్నారు ముందు చూపు గల నాయకుడిగా చంద్రబాబు 5లో




# ఈ పనులకు పరిష్కారం ఎప్పుడు..!





## - దశాబ్దాల తరబడి పరిష్కారం కాని సమస్య - వ్యాధుల బారిన పడుతున్నామంటున్న గ్రామస్థులు - గంగురాజుపోడు ఎస్టీ కాలనీ వాసుల దీన వ్యధ

రైల్వే కోడూరు,మేజర్‌న్యూస్ : దశాబ్దాలు గడిచిపోయాయి. కానీ వారి కష్టాలు మాత్రం తీరలేదు. ప్రభుత్వాలు మారిపోయాయి. హామీలు తప్ప ఆచరణలో పెట్టింది లేదు. ఎందరో అధికారులు వస్తున్నారు.. పోతున్నారు. కానీ వారి గోడు పట్టించుకున్న వారు లేరు. ఎన్నికలప్పుడు నాయకులు వెళ్తారు.. ఓట్లేస్తే మీకా ఇక్కట్లు ఉండవంటారు. గెలవగానే అటువైపు కన్నెత్తి చూడరు. శతాబ్దం కాలంగా అవే కష్టాలు వారికి. బురద నీటితోనే గొంతు తడుపుకుంటున్నారు. పశువులకు అవే నీళ్లు.. మనుషులకూ అవే నీళ్లు. రైల్వే కోడూరు మండలం గంగురాజుపురం ఎస్టీ కాలనీ గ్రామస్థుల కన్నీటి కష్టాలు ఇవి. వీరి నీటి కష్టాలు చూస్తే కన్నీరు రాకమానదు. అన్ని గ్రామాల్లో శుద్ధ జలం అందుబాటులోకి వచ్చినా ఆ ఊరి వాసులకు కుంట నీరు తప్పడం లేదు. రైల్వే కోడూరు మండలం గంగురాజుపోడు ఎస్టీ కాలనీ గ్రామస్థులు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నారు. పాచిన పట్టిన నీటితోనే దాహం తీర్చుకుంటున్నారు. తమ గోడును ఎంతమందికి చెప్పినా సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన చెందుతున్నారు. గత్యంతరం లేక శుద్ధిలేని నీటిని తాగి అనారోగ్యం పాలవుతున్నామని చెబుతున్నారు. గ్రామంలో బోరు చెడిపోతే పదిరోజుల క్రితం మోటారు బిగించారు అయితే ఆ బోరు నుంచి మురికినీరు వస్తుందని ప్రభుత్వ అధికారులకు మొర్రపెట్టుకుంటే ఇందుకు అధికారులు ఆ బురద నీరే గ్రామస్థులకు సమాధానం ఇవ్వడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఇకనైనా అధికారులు స్పందించి మంచి నీటి కష్టాలు తీర్చాలని గ్రామస్థులు కోరుతున్నారు.

2లో

# జల్ జీవన్ లక్ష్యాన్ని అధిగ మించాలి

## జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్: జల్ జీవన్ మిషన్ లక్ష్య సాధనలో భాగంగా ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి కనెక్షన్ సదుపాయం కల్పించడంతో పాటు.. వంద శాతం కుళాయి కనెక్షన్లను నిర్వహణలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆర్ డబ్ల్యు ఎస్ పారిశుద్ధ్య అధికారులను ఆదేశించారు మంగళవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జల్ జీవన్ మిషన్ ద్వారా జిల్లాలో అమలవుతున్న శుద్ధ తాగునీటి సరఫరా పనుల పురోగతిపై.. ఆయా గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ ఇంజనీ రింగ్ అధికారులు, సహాయకులతో..జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా శుద్ధ తాగునీటి సరఫరా అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కుళాయి కనెక్షన్లను పూర్తి స్తాయిలో నిర్వహణలోకి వచ్చేలా పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో తాగునీటి పథకాల అమలు పనితీరును మెరుగు పరిచేందుకు క్రమం తప్పకుండా త్రాగునీటి నాణ్యతా పరీక్షలను నిర్వహించాలని క్షేత్రస్థాయి ఇంజనీరింగ్ అధికారు లను ఆదేశించారు. ముఖ్యంగా.. అన్ని గ్రామపంచాయతీల్లో క్లోరినేషన్ సిస్టమ్ ను, ఎఫ్.టి.కె. పనితీరు, నాణ్యతను ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలన్నారు. తాగునీటి సరఫరా, డ్రైనేజీ సిస్టమ్ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని రకాల పి.డబ్ల్యు.ఎస్, ఎంపీడ బ్ల్యూఎస్, డిపి స్కీములు, సీపీ డబ్ల్యూఎస్ స్కీముల నిర్వహణను పటిష్టం చేయాలన్నారు. ప్రతి ఒక్క ఇంటికీ.. మంచినీటి కుళాయి కనెక్షన్ ఇవ్వాలన్నారు. తాగునీటి సరఫరా చేసే వైపులైన్లు పంపింగ్ నుండి ఇంటి కుళాయి వరకూ.. ఎక్కడ కూడా లీకేజీలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, సీపీవో వెంకట రావు, ఆర్డబ్ల్యుయస్ ఈఈ ఏడుకొండలు, ఈఈలు, డిఈలతో పాటు.. అన్ని మండలాల ఏఈఈ లు తదితరులు పాల్గొన్నారు.

# మారండి...మాదక ద్రవ్యాలు మానండి..

## కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి



పులివెందుల మేజర్‌న్యూస్: యువత సరదా కోసం మత్తు పదార్ధాలు, పానీయాలు అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని భవిష్యత్ తరాలు అంధకారం అయిపోతున్నాయని ఇప్పటికైనా యువత మారాలని, మాదకద్రవ్యాలు మానాలని కడప ఎం.పి వై. ఎస్. అవినాష్ రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం ఆయన తన నివాసం నందు స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో సేవాసమితి అధ్యక్షులు రాజు ఏర్పాటు చేసిన మాదక ద్రవ్య నిర్మూలన కోసం చేపడుతున్న అవగాహనా కార్యక్రమాలను మత్తు నివారణ చర్యల పోస్టర్‌లను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వైయస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ యువత దేశాభివృద్ధి కి వెన్నెముక లాంటి వారు అని అలాంటి భవిష్యత్ గల యువతే సరదాల కోసం గంజాయి లాంటి మత్తు పదార్ధాలు అలవాటు చేసుకోవడం, ఆ మత్తుకు బానిస కావడం తో పాటు తన పరిధిలోని స్నేహితులు, కుటుంబ సభ్యులు ప్రభావితం కావడం లేదా కళ్ళ ముందే కన్నబిడ్డలు మత్తు మహమ్మారి బారిన పడి బంగారు జీవితాన్ని చీకటి మయంలో మసకబారి పోతుంటే ఆ కుటుంబ సభ్యులు మానసికంగాను, ఆర్ధికంగాను కోలుకోలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంఘటనలు ఎన్నో చూస్తున్నామని, అలాంటి సంఘటనలు లేకుండా ఉండాలి అంటే యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని ఆయన యువతకు సూచించారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్వోత్తం రెడ్డి, వేముల జడ్పీటీసీ బయపు రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్, సభ్యులు ఉదయ్ కిరణ్, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని సమస్యల కు పరిష్కారం ఆత్మ విశ్వాసం



కడప సిటి మేజర్‌న్యూస్: ఆత్మహత్యల నిర్మూలన దినోత్సవం సందర్భంగా రక్షణ స్వచ్చంద సంస్థ వ్యవస్థాపకుడు పల్లెకొండు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఆత్మహత్యల నిర్మూలనపై ఏర్పాటు చేసిన కరపత్రాలను వైస్సార్సీపీ నాయకులు సుభాన్ బాషా, కార్పొరేటర్‌లు త్యాగరాజు, హరూన్ బాబు, జహీర్, చాకోలెట్ ఘోస్, బాబు, రామ కృష్ణలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని క్షణికావేశనికిలోనై ఎవరు అఘాయిత్యానికి పాల్పడకుండా అందమైన జీవితానికి బాటలు వేసుకోవాలని తెలిపారు. రక్షణ ఆధ్వర్యంలో ఇప్పటికీ కడప జిల్లా లో పలు కాలేజీలలో వీధులలో 90 వేల కరపత్రాలు పంపిణీ చేసి ఆత్మహత్యలు చేసుకోకుండా ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని బ్రతుకు బ్రతికించు అనే నినాదం తో అన్ని కోల్పోయినా ఆత్మ విశ్వాసం కోల్పోకూడదనేది ఉంటే అన్ని తిరిగి దక్కించుకోవచ్చని చెప్పారు దీనిపై అనేక ప్రాంతాల్లో సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించామని తెలిపారు.

## ఈ పనులకు పరిష్కారం ఎప్పుడు..!

(మొదటి పేజీ తరువాయి)

### పొలాల్లోని నీరే మాకు గతా?



సారు మా గోడు పట్టించుకొండి అంటూ రైల్వే కోడూరు మండలంలోని గంగరాజు పోడు ఎస్టి కాలనీ వాసులు అధికారులను వేడుకుంటున్నారు. ఇక్కడ పనిచేసే బోరు చెడిపోయి నాలుగు రోజులు అవుతుందని, ఇక్కడ దాదాపు 150 కుటుంబాలు జీవనాన్ని సాగిస్తున్నాయనీ, అయితే ఈ మధ్యకాలంలో బోరు చెడిపోయి నీరు రాక తాగునీటికి పలు రకాల కష్టాలను చవిచూచినట్లు గిరిజనులు విలేకరుల వద్ద వాపోయారు. ఇటీవల కాలంలో వర్షాభావ పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని త్రాగునీటికి పలు రకాల ఇక్కట్లకు గురికాగా ఎట్టకేలకు గత రెండు రోజుల క్రితం త్రాగునీటి మోటర్ ను బిగించగా అప్పటినుండి ఆ బోరులో కలుషిత నీరు రావడం అవి తాగి ఆసుపత్రి పాలు కావడం పరిపాటిగా మారిపోయింది అని గంగరాజుపురం ఎస్టి కాలనీ వాసులు ఆవేదన వెలుబుచ్చారు. చేసేదేమీ లేక దాదాపు ఒకటి రెండు కిలోమీటర్లు వెళ్లి పంట పొలాలలో సాగుకు వినియోగించే నీటిని తాము త్రాగుకు వినియోగిస్తున్నామని, మరి ఓట్ల సమయంలో కష్టాలు ఉండవని చెప్పిన నాయకులు మా గోడు పట్టించుకోవాలని, అధికారులు మా సమస్యను తీర్చేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో తమ కాలనీవాసులు అనారోగ్య సమస్యలు ఎదుర్కొని అనేక ఇబ్బందులు పడవలసి వస్తుందని వారు తెలియజేశారు.

## గొర్రెలపై వీధి కుక్కల దాడి

### పాకలో కట్టేసిన గొర్రెలను చంపిన కుక్కలు
### 20 గొర్రెలు మృతి



కడప ఐటిఐ సర్కిల్ మేజర్ న్యూస్: చక్రాయపేట మండలం నేరుసుపల్లె గ్రామం దేవరగుట్టపల్లి లో వీధి కుక్కలు స్వైర విహారం చేశాయి. గ్రామంలోని వెంకట కొండయ్యకు చెందిన గొర్రెలపై వీధి కుక్కలు దాడి చేయడంతో సుమారు 20 గొర్రెలు తీవ్రంగా గాయపడి మృతి చెందాయి. గొర్రెలు మృతి చెందటం ద్వారా సుమారు రూ.3 లక్షలు దాకా నష్టం వాటిల్లింది. దీంతో యజమాని వెంకటయ్య కుటుంబం తీవ్ర ఆందోళన చెందుతోంది. ప్రభుత్వము తన కుటుంబాన్ని ఆదుకోవాలని వెంకటయ్య కోరుతున్నాడు.

## అవినీతి ఆపరేటర్ పై చర్యలు




యర్రగుంట్ల మేజర్ న్యూస్:మండలంలోని చిలమకూరు గ్రామపంచాయతీలో పంపు ఆపరేటర్ ఆవుల రామక్రిష్ణ అవినీతిపై చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్. పంపు ఆపరేటర్ను తొలగించడమే కాకుండా ఐదు సంవత్సరాలుగా తీసుకున్న జీతం మొత్తాన్ని తిరిగి చెల్లించాలని, ప్రభుత్వ నిధులతో తన సొంత స్థలంలో బోరు వేసుకొని, ప్రభుత్వానికె అమ్మి డబ్బులు వాసులు చేసుకొన్న స్థలము బోరు జాప్తు చేయాలని ఉత్తర్వులు జారీ చేసిన ఉన్నతాధికారులు.అనుమతులు లేకుండా పంపు ఆపరేటర్ అయిన రామకృష్ణ తన పేరున తన కుటుంబ సభ్యుల పేరున చేసిన 35 కాంట్రాక్ట్ పనులను వసూలు చేసి అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలంటూ ఆదేశించారు. అవినీతి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలంటూ ఆదేశాలు ఇచ్చిన జమ్మలమడుగు నియోజకవర్గం ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డికి, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ భూపేష్ రెడ్డికి చిలమకూరు ఎంపీటీసీ నవీన్ కుమార్, సత్యం స్వామి కృతజ్ఞతలు తెలిపారు.

## అంజన్నకు తమలపాకులమాల బహుకరణ ఇచ్చిన భక్తుడు



కడప ఐటిఐ సర్కిల్ మేజర్ న్యూస్: రాయలసీమ జిల్లాలలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండిక్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి వారికి పొద్దుటూరు వాస్తవ్యులు కీర్తిశేషులు దేవి రెడ్డి సుబ్బారెడ్డి . కూర శ్రీవాణి. వీరి మనవడు దేవి రెడ్డి భరత్ రెడ్డి దేవి రెడ్డి సుదీప్ రెడ్డి. వెండి 54 తమల పాకుల మాల సుమారు 540 గ్రాములతో 46.000 రూ సమర్పించారని మేదర వీధి ప్రొద్దుటూరు ఆలయ అసిస్టెంట్ కమీషనర్ .వెంకటసుబ్బయ్య తెలిపారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేసి,శేష వస్త్రం,స్వామి వారి చిత్రాపటాన్ని అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చక బృందం, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు దూరంగా ఉంటే ఆత్మహత్యలు నివారించవచ్చు

### ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగాఅవగాహన సమావేశం




బద్వేల్, మేజర్‌న్యూస్: మంగళవారం బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని గౌతమి జూనియర్ కాలేజ్ నందు ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ జె.వినయ్ కుమార్ మరియు డాక్టర్ శ్రీనివాసులు వారు మాట్లాడుతూ ఆత్మహత్యల నివారణ కొరకు యువత లు,మారక ద్రవ్యాలు మరియు గంజాయి ధూమపానము, మద్యపానంకు దూరంగా ఉండవలసిన అవశ్యకత ఎంతైనా ఉన్నది అన్నారు . ఎక్కువ శాతం యువత యూట్యూబ్, పేస్ బుక్,మరియు వాట్సాప్ మొ “ సోషల్ మీడియా వచ్చు తప్పుడు దృశ్యాల వల్ల యువత ఆత్మ హత్యలకు ప్రేరేపణ జరుగుతుందన్నారు, సరైన మార్గంలో సత్ప్రవర్తంతో మెలిగినప్పుడు, క్షణకావేశమును కు దూరంగా ఉండవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని యువత మంచి మార్గం నందు నడిస్తే ఆత్మహత్య నివారణ జరుగుతుందన్న రుఈ కార్యక్రమం నందు జై వినయ్ కుమార్ మెడికల్ ఆఫీసర్ తొట్టి గారి పల్లి, శ్రీనివాసులు మెడికల్ ఆఫీసర్ సురేంద్ర నగర్, సుధాకర్, రాజగోపాల్ రెడ్డి జూనియర్ కాలేజ్ ప్రధానోపాధ్యాయులు, బి వెంగయ్య హెల్త్ ఎడ్యుకేటర్, హెల్త్ అసిస్టెంట్ వి జనార్ధన్ బి.సుధదీర్ వతి,శివకుమారి ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోదండ రామస్వామి ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ



పోరుమామిళ్ల మేజం న్యూస్: పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామ పంచాయతీలోని రెడ్డినగర్‌లో ఉన్న శ్రీ కోదండరామస్వామి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి దంపతులు పాల్గొన్నారు. వీరు శ్రీరాముల వారిని దర్శించుకుని వేద పండితులతో దైవ ప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి బద్వేల్ యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తారవి ప్రకాష్‌రెడ్డి, ఆలయ చైర్మన్ చాపాటి నారాయణరెడ్డి, సెక్రటరీ బాలుడు, కమిటీ సభ్యులు రాజారెడ్డి, రామ సుబ్బారెడ్డి, రమణారెడ్డి, సాయి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కోకో పోటీలలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక



వల్లూరు మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి కోకో పోటీలలో ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ సురేష్ బాబు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన ఇచ్చిన వివరాలు మేరకు మంగళవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 19 ఏళ్ల లోపు బాలికలకు కడప జిల్లా పులివెందుల గురుకుల బాలుర పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి కోకో పోటీలలో వల్లూరు మండలం గంగాయపల్లి ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొని విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని అన్నారు, రాష్ట్రస్థాయిలో జరగబోయే పోటీలలో గంగాయపల్లి ఏపీ మోడల్ స్కూల్ నుంచి ఇంటర్మీడియట్ సెకండియర్ ఎంపీసీ విద్యార్థిని డి మమత, ఇంటర్మీడియట్ సెకండియర్ బైపీసీ ఎస్ ముబీనా లు పాల్గొంటారని తెలిపారు, విద్యార్థినిలు జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఎంపికవడంతో హర్షం వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ సురేష్ బాబు, వ్యాయామ ఉపాధ్యాయురాలు సుశీలమ్మలు ఉన్నారు.

## నాలుగు లైన్ల రహదారి మళ్లీ రెండు లైన్లగా మారిన వైనం





గాలివీడు సూర్య మేజర్ న్యూస్:- ఎప్పటినుండో పెండింగ్‌లో ఉన్న గాలివీడు టౌన్‌లో నాలుగు రహదారుల నిర్మాణం పూర్తి దశగా చేరుకున్న విస్తరణ ప్రయత్నం అంతా వృధా ప్రయాసలా కనపడుతుంది రహదారి విస్తీర్ణం ఉన్న స్థానికులు మాత్రం ప్రధాన రహదారిలో వ్యాపార సముదాయలు ఉన్నవాళ్లు తమ షాపుల ముందు ఇంకా చౌక దుకాణాలు మరి ఇష్టానుసారంగా రోడ్డు కూడా తమ సొంతం అని వ్యవరస్తున్నారు. తమ లగేజ్ దించుకోవ డానికి లారీలు ఆటోలు ట్రాక్టర్లు నిలబెట్టడం వలన రోడ్డు ఇరువైపులా పూర్తిగా మూసుకు పోతుంది ఈ సందర్భంగా గాలివీడు జనసేన(మండల) అధ్యక్షుడు గేట్ బాబ్జి మాట్లాడుతూ.. ట్రాఫిక్ సమస్య వలన 108 వాహనాలు వెళ్లడానికి ప్రధాన సమస్యగా మారింది ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందువలన రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని అలాగే రోడ్డుపై నడవడానికి భయాందోళనకు గురవుతున్నారు కోట్ల రూపాయలు వేచించి నిర్మించిన ఈ రహదారి విస్తరణ చేయలేకపోవడం విచారకం, కావున అధికార వ్యవస్థ నిద్రలేచి ప్రధాన మార్గంలో రహదారిలో ఇరువైపులా ఆక్రమించినటువంటి వాహనదారులను వ్యాపార సముదాయాలను తొలగించి నాలుగు లైన్ల రహదారి పూర్తిగా అందుబాటులో ఉండేలా డ్రైనేజ్ వ్యవస్థను పూర్తిస్థాయిలో ఫూట్పాత్‌గా అందుబాటులోకి తీసుకురావడానికి త్వరిత గతిన తగు చర్యలు చేపట్టాలని. జనసేన మండల అధ్యక్షుడు గేట్ బాబ్జి అధికారులను కోరారు.

## దళితులపై వైసిపి నేతల దాడి



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ రాజంపేట మండలం లోని పులపుత్తూరు గ్రామానికి చెందిన కుంభగిరి వెంకటసుబ్బయ్య తన అన్న అయినా ఎల్లయ్యను అగ్రకులాల వారు వినాయక నిమజ్జన సమయంలో మా ఇండ్ల వద్ద నుండి వెళ్తారా అంటూ నిలదీయడంతో ఆ విషయాన్ని అగ్రకులాల వారిని ప్రశ్నించాడు. గత ఎన్నికల్లో వెంకటసుబ్బయ్య తెలుగుదేశం పార్టీ ఏజెంట్గా పని చేశాడని తమ మాట వినలేదని కక్ష పెట్టుకున్న వారు నాపై కక్ష సాధించేందుకు తామరచెరువు వద్ద అగ్రకులాలైన ప్రసాద్ రెడ్డి, వంశి రెడ్డి, కార్తీక్ రాజు, రాజశేఖర్ రెడ్డి, శివకుమార్ రాజు, సుధీర్ రాజు, శ్రీనివాసులు రాజు విచిక్షణ రహితంగా దాడి చేశారు. వారి నుండి తప్పించుకొని అడవిలోని రేణింతలపై నుంచి రాజంపేట మన్నూరు పోలీస్ స్టేషన్ కు చేరుకొని తల దాచుకున్నాను. ఈ విషయాన్ని స్థానిక పోలీసులకు తెలపడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మన్నూరు సీఐ రామాంజనేయుడు, సిబ్బంది పరామర్శించి కేసు నమోదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం, గన్నే సుబ్బ నరసయ్య, గుగ్గిళ్ళ చంద్రమౌళి, తుపాకుల అశోక్, గీతాంజలి రమణ, సుబ్బరాయుడు,మేక వారి పల్లె రమణ పరామర్శించారు.

## సుస్థిరమైన శాంతిని నెలకొల్పడానికి కృషి చేద్దాం

### - గ్రామజ్యోతి సొసైటీ డైరెక్టర్ సుభద్ర వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : ప్రపంచ శాంతి కొరకు ఒక బిలియన్ యువత ప్రతిజ్ఞ కార్యక్రమంలో భాగంగా యుఆర్ఐ ఆదేశాల మేరకు గ్రామజ్యోతి సొసైటీ ఆధ్వర్యంలో మంగళ వారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు విద్యార్థినులచే ప్రతిజ్ఞను చేయిం చడం జరిగింది.ఈ సందర్బంగా సుభద్ర మాట్లాడుతూ ప్రపంచంలో సుస్థిరమైన శాంతిని సౌభ్రావతత్వాన్ని నెలకొల్పేందుకు అవి శ్రాంతంగా మరియు ఎల్లవేళలా తమ వంతు కృషి చేస్తామన్నారు.అన్వాయుధాలకు వ్యతిరేకంగా తాము పోరాడుతామని పేర్కొన్నారు. జీవరాశులను నాశనం చేసే ప్రమాద కరమైన ఆయుధాలు లేని ప్రపంచాన్ని చూడాలనేదే తమ కళ అన్నారు.ప్రిన్సిపాల్ బాలకృష్ణమూర్తి మాట్లాడుతూ భావి భారత పౌరులందరు శాంతి యుతమైన ప్రపంచాన్ని వారసత్వంగా పొందడానికి హింసకు దూరంగా వుండాలన్నారు.అప్పుడే ప్రపంచంలో అందరు ప్రశాంతంగా జీవనం సాగించగలరన్న విశ్వాసం వ్యక్తం చేశారు.కావున ప్రతి ఒక్కరు విద్యార్థిదశ నుండే శాంతి కోసం ప్రతిన పునాలనికోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ జ్యోతి సొసైటీ వ్యవస్థాపకరాలు బి.సుభద్ర,కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ మూర్తి,ఎన్ఎస్ఎస్ అధికారి సేగు రెడ్డెప్ప రెడ్డి,ఉపాధ్యాయులు విద్యార్థినులు పాల్గొన్నారు.

## మక్కా హజ్ యాత్రలో మహిళలకు ప్రత్యేక వసతి అభినందనీయం



రాజంపేట, మేజర్ న్యూస్ 2025 అజీజియా యందులో రూముల కేటాయింపులో మొదటిసారిగా మగ వారికి, ఆడవారికి విడివిడిగా వసతి కల్పించడంపై మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాజంపేట నియోజక వర్గ అధ్యక్షులు గండికోట గుల్జార్ భాష హర్షం వ్యక్తం చేశారు. సౌదీ అరేబియా ప్రభుత్వము తీసుకున్న ఈ నిర్ణయము సరైనదని సమర్థించారు రూముల కేటాయింపులు, వసతియందు తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా మహిళలు స్వేచ్ఛ గా అక్కడ వసతి గృహంలో ఉండవచ్చునని తెలియ జేశారు. ఇస్లాం నియమ నిబంధన ప్రకారము స్త్రీలు పురు షులు, పరాయి వాళ్లతో ఒకే చోట ఉండడము నిషిద్ధం ..దీనిని ఎన్‌హెచ్‌పిఎస్ కేంద్ర కమిటీ వ్యవ స్థాపక అధ్యక్షుడు ఫారుక్ సుబ్లి చైర్మన్ సౌదీ అరేబియా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈ నిర్ణయాన్ని శిరసావ హించిన సౌదీ ప్రభుత్వముకు ధన్యవాదాలు తెలియ జేశారు. హజ్ యాత్ర కోసం హజ్ కమిటీ ఆఫ్ ఇండియా హజ్ 2025 కు ఆన్లైన్ దరఖాస్తు నమోదుకు గడువును ఈ నెల 23వ తేదీ వరకు పెంచినట్లు మైనార్టీ శాఖ మంత్రి న్యాయశాఖ మంత్రి ఎండి ఫరూక్ ఎంహెచ్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఫారుక్ సుబిలి తెలియజేశారు. హజ్ దరఖాస్తుల ఫారంను పూరించడానికి కేంద్ర హజ్ కమిటీ మొదట ఆగస్టు 13వ తేదీ నుంచి ప్రారంభించి చివరి తేదీ సెప్టెంబర్ తొమ్మిదో తేదీ వరకు నిర్ణయించిందని కానీ ప్రస్తుత గడువు ఈనెల 23వ తేదీ వరకు పొడిగించారని తెలియజేశారు కావున హజ్ యాత్ర కోసం దరఖాస్తులన్నీ ఆన్లైన్ ద్వారా మాత్రమే స్వీకరించడం జరుగుతుందని తెలియజేశారు కేంద్ర హజ్ కమిటీ దేశవ్యాప్త ప్రకటన చేయడము సంతోషించేదగ్గ విషయమని ఎన్‌హెచ్‌పిఎస్ కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఏపీ నుంచి హజ్ యాత్రకు వెళ్లాలనుకునే యాత్రికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంహెచ్పీఎస్ రాజంపేట నియోజకవర్గం ప్రెసిడెంట్ శ్రీ గండికోట గుల్జార్ భాష తెలియజేశారు.

## పెనగలూరులో సామాజిక తనిఖీ



పెనగలూరు, మేజర్ న్యూస్‌బీ మండల కేంద్రమైన పెనగలూరులోని ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించడం జరిగినది. ఈ కార్య క్రమానికి పలు పంచాయతీల ఫీల్డ్ ఆఫీసర్లు పనితీరుపై చర్యలు చేపట్టడం జరిగినది. అందులో భాగంగా వారు చేపట్టిన పథకం పనుల గురించి వాటి వివరాలను పొందు పరుస్తూ ఉన్నతాధి కారులు ప్రజలు సమక్షంలో సామాజిక తనిఖీ కార్యక్రమం ప్రజావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ మద్దిలేటి. ఎంపీడీవో వరప్రసాద్ .ఏవో పద్మభూషణ్ రెడ్డి. ఏపీవో మురళి,ఈసీ సుబ్బరాయుడు. పోలీస్‌శాఖ వారు మండల పరిధిలోని పలు పంచాయతీల ఫీల్డ్ ఆఫీసర్లు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది.

## మిట్స్ కళాశాలలో ఘనంగా పరిశోధన అవార్డుల ప్రదానోత్సవం



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు పరిశోధన అవార్డుల కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాలలోని అధ్యాపకులు విద్యార్థులు పరిశోధనలలో రాణిస్తున్నారని,ప్రతిభ కనపరిచిన వారికి నగదు బహుమతులు అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ప్రపంచ స్థాయిలో ప్రఖ్యాతి పొందిన వెబ్ ఆఫ్ సైన్స్, స్కోపస్, ఎస్‌సిఐ, ఐఈఈఈ మొదలైన వాటిలో అధ్యాపకులు, విద్యార్థులు పరిశోధన పత్రాలను ప్రచురించడం జరిగిందని,విద్యార్థులను మరియు అధ్యాపకులను మరింత ప్రోత్సాహం కొరకై ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. 9 లక్షల 60 వేలు రూపాయలను ప్రోత్సాహకాలుగా తమ కళాశాలలోని అధ్యాపకులు, విద్యార్థులకు అందజేసి నట్లు ఆయన అన్నారు.ఈ ప్రోత్సాహకాలు అందించిన కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్. విజయభాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్లకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ అడ్వైసర్ డాక్టర్ కృష్ణరావు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్,అడ్వైసర్ (ఆర్అండ్‌డి) డాక్టర్ తులసీరామ్‌నాయుడు, అసోసియేట్ డీన్ (ఆర్ అండ్ డి) డాక్టర్ శివయ్య పాల్గొన్నారు.

## హెల్పింగ్ మైండ్స్ సేవలకు విశిష్ట గౌరవం

### భారత సేవారత్న అవార్డుకు ఎంపిక



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణం ముఖ్య కేంద్రంగా ఫుడ్ బ్యాంక్స్, సానిటరీ ప్యాడ్ బ్యాంక్, ఉచిత బాడీ ఫ్రీజర్ బాక్స్, క్యాన్సర్ భాదితులకు ఉచితంగా విగ్గులు, ఉచిత రక్త వర్గీకరణ, రక్తదాన శిబిరాలు, అనాధ మృత దేహాల అంత్యక్రియలు, కరోనా విపత్కర పరిస్థితుల్లో నిస్వార్ధపు సేవలు, కరోనా మృతదేహాల అంత్యక్రియలు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తున్న హెల్పింగ్ మైండ్స్ సేవలకుగాను విశిష్ట గౌరవ జాతీయ భారత సేవా రత్న అవార్డుకు ఎంపిక య్యారు.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ బెంగళూరులోని సోమలరాజు ఫౌండేషన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 14న బెంగళూరులో నిర్వహించే జాతీయ అవార్డుల ప్రధానోత్సవంలో తనకు అవార్డు ప్రదానం చేయనున్నారని చెప్పారు. తన సేవలను గుర్తించి భారత సేవా రత్న అవార్డుకు ఎన్నిక చేసిన సోమలరాజు ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరోగ్యవంతమైన పంట దిగుబడి కోసం ప్రకృతి వ్యవసాయం



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్ :ఓబులవారిపల్లి మండలం ప్రకృతి వ్యవసాయం చేసే సిబ్బంది ఐసిఆర్ పి రెడ్డమ్మ గంగాధర్ జీవి పురం పంచాయతీలో రెడ్డమ్మ అనే రైతు ఘనాజీవామృతము తయారు చేయడం జరిగినది మహిళా రైతులు గమనించటం జరిగినది హాజరైన వారు ప్రకృతి వ్యవసాయం మండల ఇన్చార్జి ఎంసీఏ బుల్లయ్య రైతులకు ఘనజీవామృతం గురించి చెప్పటం జరిగినది ఘనజీవామృతము పెరుగుదలకు ఉపయోగపడుతుందిభూములో సూక్ష్మ జీవులు ఉత్పత్తి చెంది చెట్టుకు పెరుగుదల ఉపయోగపడుతుంది భూమి బాగా గొల్లభారుతుంది ప్రతి రైతు కూడా ప్రకృతి వ్యవసాయంలో ఘనజీవామృతం జీవామృతం కషాయాలు తయారు చేసుకోవాలని ఎంసిఏ బుల్లయ్య చూచును సలహాలు ఇవ్వడం జరుగుతుంది

## ఘనంగా వినాయకుని నిమజ్జనాలు




రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ రాజంపేట మండల వ్యాప్తంగా వినాయకుని నిమజ్జనాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఊటుకూరు గ్రామంలో ఏపీజీబీ బ్యాంక్ స్ట్రీట్ ప్రతిష్టించిన వినాయకునికి పెద్ద ఎత్తున నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందుగా గ్రామంలో ఉదయం వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తదనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమాల్లో పిల్లలు, పెద్దలు, ముఖ్యంగా మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం వినాయకుని ప్రతిమను ట్రాక్టర్ పైన ఉంచి గ్రామంలోని ప్రతి వీధిలో ఊరే గింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు వెంట యువత, మహిళలు, చిన్నారులు రంగు నీళ్ళు పోసుకుంటూ రంగులు చల్లుకుంటూ ఊరేగింపు వెంట నడిచారు. ఊరేగింపులో స్వామి వారికి మహిళలు కాయ కర్పూరం సమర్పించి స్వామిని దర్శించుకున్నారు

## భాకరాపేటలో ఘనంగా అన్నదానం కార్యక్రమం




సిద్ధవటం మేజర్ న్యూస్ మండలంలోని పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో రామాలయం వీధిలో మహాగణపతి సిద్ధి వినాయక విగ్రహం వద్ద 20వ వార్షికోత్సవ సందర్భంగా అన్నదాన కార్యక్రమం వినాయక కమిటీ సభ్యులు ఏర్పాటు చేయడమైనది అన్నదాన కార్యక్రమానికి గ్రామ ప్రజలు స్కూల్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అన్నదాన కార్యక్రమం విజయవంతం చేసిన గ్రామస్తులకు ప్రతి ఒక్కరికి వినాయక కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దలు పిల్లలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఉత్తమ వ్యవసాయ పద్ధతులు పాటిస్తే నాణ్యమైన అధిక దిగుబడి

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్ర నాయక్



రామాపురం మేజర్ న్యూస్ : మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఉత్తమ వ్యవసాయ పద్ధతులు ఆచరించడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చు అని అన్నమయ్య జిల్లా వ్యవసాయ అధికారి బి.చంద్ర నాయక్ అన్నారు. మంగళవారం రామాపురం మండలంలోని గొల్లపల్లి గ్రామంలో నిర్వహిం చిన పొలంబడి కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పొలం బడి ఆవశ్యకతను తెలియజేశారు.భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడకం ద్వారా అధిక పెట్టుబడి తగ్గించి ఎక్కువ దిగుబడి సాధించవచ్చని, వేరుశనగ పంటలో విత్తన శుద్ధి చేసుకోవడం ద్వారా నేల ద్వారా సంక్రమించే తెగుళ్లను నివారించవచ్చని , ,అలాగే వేరుశనగ పంట చుట్టూ నాలుగు వరుసలలో జొన్న పంటను రక్షక పంటగా వేసుకోవడం ద్వారా తామర పురుగులను నివారించవచ్చని అలాగే ఆముదం పంటను ఎర పంటగా వేసుకోవడం ద్వారా పొగాకు లద్దె పురుగును నివారించుకోవచ్చు అని, అలాగే వేరుశనగ పొలం లో రసం పీల్చు పురుగుల నివారణకు వేప నూనె పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. అలాగే చాలా కాలం నుంచి బీడుగా ఉన్న భూములను సాగులోకి తీసుకు రావాలని తెలియజేశారు. కార్యక్రమం లో మండలవ్యవసాయ అధికారి నాగమణి ,రైతు సేవ కేంద్రం సిబ్బంది,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



సుండుపల్లె మేజర్ న్యూస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టి సుండుపల్లె నందు ప్రధానోపాధ్యాయులు జయన్న ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న తెలుగు ఉపాధ్యాయులు నాగరాజు నాయక్‌కి ఆంగ్ల ఉపాధ్యాయులు నాగేంద్ర బాబుకి విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ కలిసి ఘనంగా సన్మానం చేశారు ప్రధాన ఉపాధ్యాయులు జయన్న మాట్లాడుతూ వృత్తినే దైవంగా భావిస్తూ విద్యార్థుల శ్రేయస్సు కోసము కష్టపడి పనిచేసే ఉపాధ్యాయులకు అవార్డు రావడం హర్షనీయమని వీరికి భవిష్యత్తులో రాష్ట్ర స్థాయి అవార్డు కూడా రావాలని కోరుకున్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు కూడా పాల్గొన్నారు

## మంత్రి నారా లోకేష్‌కు డాక్టర్ రేటు ఇవ్వాలి

### షేక్ అతిక షఫీ సాహెబ్

పీలేరు మేజర్ న్యూస్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర ప్రజల అభివృద్ధి కై మరియు వారి సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తున్న డేర్ అండ్ డైనమిక్ నాయకునికి డాక్టర్ రేటు బిరుదు ఇవ్వాలని పీలేరు నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకుడు, అన్నదాత షేక్ అతిక షఫీ సాహెబ్ మంగళ వారం తెలిపారు. నారా లోకేష్ పది సంవత్సరాలకు మును గు పంచాయతీరాజ్ మంత్రి ఉన్నప్పుడు గ్రామపంచా యతీలకు నిధులు ఇచ్చి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశారని తర్వాత వచ్చిన ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేశారని ఆయన తెలిపారు. ఐదు సంవత్సరాల అరాచక పాలనలో ప్రజలతోపాటు నాయకుడు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి లోకేష్ యువగలం పేరున 10 నెలల పాటు సుమారు 3000 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారని రాష్ట్రంలో ఇంతవరకు ఎవరు కానీ ఇంత సుదూర పాదయాత్ర చేయలేదని మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చంద్రబాబును లోకేష్‌ను ఎన్నో ఇబ్బందులు పెట్టిన భయపడకుండా ధైర్యంగా నిలబడ్డారని ప్రస్తుతం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఇబ్బందులు పెట్టే అవకాశం అధికారం ఉన్నప్పటికీని ఉదారంగా ఉన్నారని పది రోజులుగా విజయవాడ ప్రాంతం లో వరదల బీభత్సంగా గురి అయిన కుటుంబాలను ధైర్యం చెబుతూ వారిని ఆదుకుంటూ అక్కడే ఉంటూ ఆర్థిక సహాయం చేస్తున్నారని అలాంటి మహానాయకుడిని ఏదో ఒక యూనివర్సిటీ వారు డాక్టరేట్ పట్టా ఇవ్వాలని షేక్ అతిక షఫీ తెలిపారు.

## కులవృత్తులను ప్రోత్సహించడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం

### - రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్రయాదవ్




కురబలకోట, మేజర్ న్యూస్ : కులవృత్తులను ప్రోత్సహించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,తెలుగుదేశం పార్టీల ధ్యేయమని రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్రయాదవ్ స్పష్టం చేశారు.మంగళవారం అంగళ్ళులోని కుమ్మర కుటీర పరిశ్రమలో ఏర్పాటు చేసిన డిజైన్ డెవలప్‌మెంట్ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి.సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల అభివృద్ధికి కృషి చేసిన వారిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందు వరుసలో వున్నారన్నారు. బీసీ కులాలు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి వారి కులవృత్తులను పోత్సహించి వారికి అవసరమైన వసతులు కల్పించడంలో ముఖ్యమంత్రి కృషిచేశారని,ఆర్థికంగా సహాయార్థం బ్యాంకు రుణాలను ఇప్పించడంలో తెలుగుదేశం ప్రభుత్వం అన్నిరకాలుగా సహాయ, సహకారాలు అందిస్తుందన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే అన్ని అవకాశాలను ఉపయోగించుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు. ఇందులో భాగంగా చేతివృత్తుల అభివృద్ధి సంస్థ మిటా మాక్స్ సీఈఓ పాడి గోవిందయ్యకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిజైనర్ సుగుణ రాజు,ఏ.డి.సత్యమూర్తి,ఏపీఎం శ్రీనివాసులు,ఏపీఎం నీరజ,సెక్రటరీ కృష్ణమూర్తి,రాజంపేట తెలుగు యువత అయూబ్ బాషా, తెట్టు గ్రామం ఉపసర్పంచ్ బొగ్గు భాస్కర్,శాలివాహన అధ్యక్షులు సూరి,వెంకటరమణ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం



తంబళ్లపల్లి, మేజర్ న్యూస్

తంబళ్లపల్లి మండలంలోని పలుచోట్ల వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహిం చారు, కొన్ని ప్రాంతాల్లో మూడు రోజులు మరికొన్ని ప్రాంతాల్లో ఐదు రోజుల తర్వాత నిమజ్జనం చేయడం ఆనవాయితీగా వస్తోంది, సోమవారం ఉదయం, మధ్యాహ్నం, అన్నదానం తర్వాత పిల్లలు, పెద్దలు, మహిళలు పాల్గొని భారీ ఎత్తున బాణా సంచలు పేలుస్తూ రంగులు సల్లుకుంటు కోలాటాలు, నృత్యాలు, ప్రత్యేక మైన వాయిద్యాలతో, కొందరు ప్రత్యేక వేషధారణలో వినాయకుడిని పురవీధుల్లో మేరవన చేస్తూ మండల కేంద్రానికి సమీపంలో ఉన్న చిన్నేరు ప్రాజెక్టు నందు భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేశారు, ముఖ్యంగా దాదంవడ్డి పల్లి వినాయక ఉత్సవ కమిటీ వాళ్ళు డిజే సౌండ్ సిస్టమ్ తో భక్తి శ్రద్ధలతో కోలాటాలు, చెక్క బజానాలుతో ప్రత్యేక ఆకర్షణగా నిలచడం విశేషం.

## విశాఖ ఉక్కును ప్రవేటి కరణ చేయవద్దు



రైల్వే కోడూరు మేజర్ న్యూస్

విశాఖపట్నంలో ఉన్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేయవద్దని రైల్వేకోడూరుకు చెందిన కార్మిక సంఘాలు రాస్తారోకోను నిర్వహించాయి. ఈ సందర్భంగా టోల్గేట్ వద్ద ఉన్న ప్రధాన రహదారిలో దాదాపు అరగంట పాటు ట్రాఫిక్ లో ఆపివేసి విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ భారీ నినాదాలను చేపట్టారు. ప్రధానమంత్రి పథకం ప్రకారమే ప్రైవేటీకరణ చేయాలనే ఉద్దేశంతో ఉన్నారని ఆయన దానిని ఉపసంహరించుకుని ఆంధ్రుల హక్కును కాపాడాలని వారు అన్నారు. అత్యంత ప్రసిద్ధి గాంచిన విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తే ఉద్యమాలు చేస్తామని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కుపై సక్రమమైన తీర్మానాన్ని చేపట్టాలని ఆంధ్రుల మనోభావాలను దెబ్బతినకుండా కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పండు గోళ మణి, రాధాకృష్ణ, దార్ల రాజశేఖర్ తోపాటు ఏ ఐ టి యు సి కి చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
బుధవారం
11 సెప్టెంబర్ 2024

# ఇండిన్ బుల్లెట్స్ ఆధ్వర్యంలో శ్రీ విజ్ఞాన వినాయక ఉత్సవాలు



మైదుకూరు, మేజర్‌న్యూస్: మైదుకూరు పట్టణం బద్వేలు రోడ్డులోని ఆకుల వీధిలో ఉత్సవ వినాయకుని వేడుకలు నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. విగ్రహదాతలు కశెట్టి ఓబులేసు, దండు సాంబశివ, కొప్పరపు వెంకట సుబ్బయ్యలు ఈ ఉత్సవాలకు అన్నదాతలు మాదం వెంకటరమణ, తుపాకుల శశికాంత్, నక్క సుధాకర్‌లు, నిర్వాహకులకు చేయూతనందించారు. బుధవారం నిమజ్జనం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విగ్రహానికి రూ. లక్ష వెచ్చించినట్లు పేర్కొన్నారు. ప్రతిరోజు చిన్నారులకు ఆటలపోటీలు మరియు క్విజ్, బొమ్మలాటలు మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పోటీలో పాల్గొన్న వారికి నేడు బహుమతుల కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించి, నిమజ్జనానికి బయలుదేరుతామని కోలాటం, చెక్కభజన లాంటి వినోద కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనంతరం లడ్డు వేలం పాటలో పాల్గొన్న భక్తులు హెచ్చుపాటదారునికి అందించి నిమజ్జనం చేస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

# జాతీయస్థాయిలో కాంస్య పథకాలు సాధించిన పోరుమామిళ్ల క్రీడాకారులు

## మాస్టర్ నయాబ్ రసూల్



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ఆగ్రా నందు జరి గిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో పోరుమామిల్ల క్రీడాకారులు ఇద్దరు కాంస్య పతకాలు సాధించి తమ సత్తాను చాటారని మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు.సబ్ జూనియర్స్ 21కేజీల విభాగంలో నదీశ్, జూనియర్స్ విభాగంలో సాయి కృష్ణ తేజలు కాంస్య పతకాలు సాధించారని అలాగే వీరికి కడప జిల్లా తైక్వాండో ప్రసిడెంట్ శివశంకర్ రెడ్డి, కోచ్‌లు సుభాష్ ఉస్మాన్ అభినందించారని మా ష్టర్ తెలిపారు.

# మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

## టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రవితేజరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: వినాయక నిమజ్జనంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన వారి కుటుంబాలకు అండగా ఉంటామని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రవితేజరెడ్డి అన్నారు. మంగళవారం టిడిపి నేతలతో కలిసి మృతుదేహలను పరిశీలించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సోమవారం పట్టణానికి చెందిన పాలూరు వంశి, జరిపీటీ రాజాలు వినాయక నిమజ్జనానికి వీరపునాయునిపల్లె మండలం, పాలగిరి క్రాస్ వద్ద ఉన్న మొగమూరు నదికి వెళ్లారు. నిమజ్జనంలో ప్రమాదవశాత్తు ఇద్దరు మృతి చెందారు. ఈ సందర్భంగా రవితేజరెడ్డి మాట్లాడుతూ నిమజ్జనంలో వేంపల్లెకు చెందిన వ్యక్తులు మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ ఘటనపై సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి, ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయం వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నిమజ్జనం సందర్భంగా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కోరారు. పార్టీ ఇంచార్జీ బిటెక్ రవి ఆదేశాల మేరకు తాను సందర్శించి, వారి కుటుంబ సంఘీభావం తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామమునిరెడ్డి, సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్, నాయకులు రజనీకాంత్ రెడ్డి, వేమా కుమార్, శివకృష్ణారెడ్డి, మడక శ్రీను, మహమ్మద్, డక్కారమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు ఉచిత స్కానింగ్ పరీక్షలు



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల 50 పడగల ఆసుపత్రి నందు మంగళవారం గైనకాలజిస్ట్ డాక్టర్ మృదుల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు ఉచిత స్కానింగ్ పరీక్షలు నిర్వహించారని హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేంద్ర తెలిపారు. పోరుమామిళ్ల హాస్పిటల్ లో ప్రధానమంత్రి మాతృత్వ శిశు సంక్షేమం పథకం క్రింద ప్రతి నెల ఉచిత స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారని ప్రజలు అందరు గమనించి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి, ఏఎన్ఎంలు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గరుడ వాహనంపై శ్రీ రంగనాథుడు



పులివెందుల మేజర్ న్యూస్ : పులివెందుల శ్రీ రంగనాథ స్వామి నూలు పూజా ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారు తన దేవరులతో కలిసి గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈనెల 8వ తేదీన ప్రారంభమైన ఈ నూలు పూజా ఉత్సవాలు 16వ తేదీన ముగియనున్నాయి .14వ తేదీన శనివారం ఉదయం శ్రీ రంగనాథ స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం ఉంటుంది. అలాగే అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కూడా ఉంటాయని ఎండోమెంట్ ఈవో వెంకటరమణ తెలిపారు. మంగళవారం నాటి పూజా కార్యక్రమాలలో ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లె కృష్ణ రాజేష్ శర్మ నేతృత్వంలో అభిషేకాలు, పూజలు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు.

# 40 టన్నుల యూరియా మంజూరు



చెన్నూరు, మేజర్‌న్యూస్: చెన్నూరు మండలానికి 40 టన్నుల యూరియా మంజూరైనట్లు మండల వ్యవసాయ అధికారిని కే.శ్రీదేవి తెలిపారు.రైతు సేవా కేంద్రాలైన చెన్నూరుకు 20, రామనపల్లె కు 10,శివాలపల్లె కు 10 మెట్రిక్ టన్నులు మంజూరయిందన్నారు. అంతేకాకుండా ప్రైవేట్ డీలర్ల వద్ద 10 టన్నుల యూరియా ఉందన్నారు. మండలంలో యూరియా అవసరం ఉన్న రైతులు వారి ఆధార్ కార్డు తీసుకుని ఆయా పరిధిలోని రైతు సేవా కేంద్రాలలో సంప్రదించి యూరియా తీసుకోవచ్చని ఆమె తెలిపారు.

# ఆపద సమయంలో అండగా ఉందాం

(మొదటి పేజీ తరువాయి)

నాయుడు అధిక వరద నుంచి ప్రజలను కాపాడాలని అనునిత్యం యువకుడిలా ప్రజల వద్ద ఉంటూ రేగింబగులు కష్టపడి పనిచేసే నాయకుడిగా చంద్రబాబునాయుడు చరిత్ర నిలిచారన్నారు వరద ప్రాంతాల్లో చిక్కుకున్న అందరికీ సహాయ చర్యలు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నారని తెలిపారు ప్రజలు సహనంతో మీకంది సహాయాన్ని తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి, లేబాక ప్రతాప్ రెడ్డి, తెలుగు యువత జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి పవన్ రెడ్డి, ఐటీడీపీ కడప పార్లమెంటు ప్రధాన కార్యదర్శి బాబా ఫకృద్దీన్,ఐటీడీపీ మణికంఠ, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మరియా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వరద బాధితులకు సహాయం



జమ్మలమడుగు రూరల్, మెజర్‌న్యూస్: విజయవాడ,గుంటూరులో జరిగిన ప్రకృతి వైపరీత్యమైన వరదల వల్ల నిరాశ్రయులైన ప్రజల కోసం మరియా చారిటబుల్ ట్రస్టు ద్వారా, ఆధ్వర్యంలో బియ్యము,కందిపప్పు,నూనె మొదలగు పది రకాల సరుకులు అందచేయడం జరుగుతోంది. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించినటువంటి ప్రజలకు ప్రతి ఒక్కరికి మర్యాద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అగస్టీన్ రాజ్ ధన్యవాదాలు తెలియజేశారు.

# విజయవాడలో లో పర్యటించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

## నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి





పులివెందుల మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు ,విజయవాడ 05వ డివిజన్ క్రీస్తు రాజపురంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడి మరణించిన కుటుంబాలను శాసనమండలి సభ్యులు భూమి రెడ్డి రామ్ గోపాల్ రెడ్డి పరామర్శించి వారికి ధైర్యాన్ని నింపారు. వాటిలో భాగంగా జరిగిన నష్టాన్ని మరియు ప్రభుత్వ సహాయక చర్యలు గురించి ప్రజలను అడిగి తెలుసుకుని వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి వారికి భరోసా ఇవ్వడం జరిగింది. వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణి, కలుషిత వాతావరణంలో వున్న ప్రజలకు నిత్యం వైద్య సదుపాయాలు కల్పించేటట్లు ఆదేశించడం,వరదల్లో సర్వం కోల్పోయిన కుటుంబాలను పరామర్శించారు, వారికి ధైర్యం చెప్పి, ఎన్ డి ఏ కూటమి మరియు ముఖ్యమంత్రి వర్యులు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అసంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం

## ఎస్పీ హర్షవర్ధన్ రాజు




కడప క్రైమ్ మేజర్ న్యూస్ : కడప జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపినట్లు ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గత వారం రోజుల్లో పలు నేరాలపై ముమ్మరంగా దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయడంతో పాటు నిందితులను అదుపులోకి తీసుకున్నామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం, గంజాయి విక్రయాలు, గ్యాంబ్లింగ్, మట్కా నిర్వహకులపై దాడులు, ఇసుక అక్రమ రవాణా, అక్రమ మద్యంపై దాడులు నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. గత వారం రోజుల్లో జిల్లా పోలీస్ శాఖ పనితీరుపై గణాంకాలను మంగళవారం జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు పత్రికా ప్రకటన విడుదల చేశారు. బహిరంగ మద్యపానంపై దాడులు: బహిరంగ ప్రదేశాల్లో మద్యపానంపై పోలీస్ సిబ్బంది గస్తీ తిరుగుతూ ముమ్మరదాడులు నిర్వహించి గత వారం రోజుల్లో 610 మంది పై కేసులు నమోదు చేసారు. బహిరంగ మద్యపానం జరిగే ప్రదేశాలను గుర్తించి మునిసిపల్, పంచాయతీ అధికారుల సమన్వయంతో వాటిని పరిశుభ్రంగా చేసారు. పాఠశాలల ఆవరణలో పిచ్చి మొక్కలను, పొదలను తొలగించి అల్లరి మూకల అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా పోలీసులు కృషి చేస్తున్నారు. హెల్మెట్ రహిత డ్రైవింగ్ చేసేవారిపై కేసులు: హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న 1084 మందిపై ఎం.వి యాక్ట్ కేసులు నమోదు చేసి వారికి మొత్తం రూ. రూ. 1,46,340 జరిమానా విధించారు. గంజాయి విక్రయాలపై దాడులు: జిల్లాలో గంజాయి విక్రయాలపై దాడులు నిర్వహించి 4.3 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. 8 కేసులను నమోదు చేసి 5 మందిని అరెస్ట్ చేశారు. గ్యాంబ్లింగ్: గ్యాంబ్లింగ్ పై ముమ్మర దాడులు నిర్వహించి 17 కేసుల్లో 102 మంది జూదరులను అరెస్టు చేసి రూ. 1,51,230 నగదు స్వాధీనం చేసుకున్నారు. కోడి పందాలు ఆడుతున్న 9 మందిని అరెస్టు చేసి రూ. 9,200 నగదు స్వాధీనం చేసుకుని ఒక కేసు నమోదు చేశారు. మట్కా నిర్వాహకులపై 13 కేసుల్లో 20 మందిని అరెస్టు చేసి రూ.3,15,250 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఇసుక అక్రమ రవాణా: ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న 24 మందిని అరెస్టు చేసి 11 కేసులు నమోదు చేశారు. 106 టన్నుల ఇసుకను, ఇసుకను తరలిస్తున్న 19 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.అక్రమ మద్యం స్వాధీనం: జిల్లా వ్యాప్తంగా అక్రమ మద్యం విక్రయాలు, రవాణాపై పోలీసులు దాడులు నిర్వహించి 23.43 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకుని 9 కేసుల్లో 9 మందిని అరెస్టు చేశారు. గత వారం రోజుల్లో జిల్లా వ్యాప్తంగా 31 కేసుల్లో 158 మందిని బైండ్ ఓవర్ చేశారు. జిల్లాలో 59 మంది రౌడీ షీటర్లకు పోలీస్ అధికారులు సత్ప్రవర్తనతో జీవించాలని హెచ్చరిస్తూ కౌన్సిలింగ్ నిర్వహించారు. అసాంఘిక కార్యక్రమాల నిర్మూలనకు పోలీస్ శాఖకు ప్రజలు తమ వంతు సామాజిక బాధ్యతగా సహకరించాలని, మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, ఇతర నేరాలకు సంబంధించిన సమాచారాన్ని డయల్ 100 కు తెలియచేయాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్.పి హర్షవర్ధన్ రాజు తెలిపారు.

# నూతన యాక్సిస్ బ్యాంకు ను ప్రారంభించిన బివిఎస్ ట్రాన్స్పోర్ట్ అధినేత






పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని అంబకపల్లె రోడ్డు పాల్ రెడ్డి ఫంక్షన్ హాల్ సమీపంలో నూతనముగా ఏర్పాటుచేసిన యాక్సిస్ బ్యాంక్ ఆర్ ఎం, మేనేజర్ల పిలుపుమేరకు ముఖ్య అతిథులుగా బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత డివిఎస్ సుబ్బారెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బ్యాంకులో గోల్డ్ లోన్ సౌకర్యం ఉందని, ఏటీఎం సౌకర్యం కూడా ఉందన్నారు. ఈ బ్యాంకులో డబ్బులు తక్కువ వడ్డీకే ఇవ్వడం జరుగుతుందన్నారు. 5000 రూపాయలు చెల్లించి అకౌంట్ చేసుకోవాలన్నారు. లోను సౌకర్యం కూడా ఉందన్నారు. అంతకు ముందుగా వారు క్యాష్ రూమును, గోల్డ్ లోన్ రూమును ప్రారంభించి, జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో యాక్సిస్ బ్యాంక్ హెడ్ దుర్గాప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ద్వారకనాథ్ రెడ్డి, డాక్టర్ రాఘవరెడ్డి, కొత్త రవికుమార్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, మహీధర్ రెడ్డి మరియు బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# 26 వేలకు లడ్డు వేలం పాటలో కైవసం చేసుకున్న సుభాకర్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల పట్టణం బైపాస్ రోడ్డులోని చవ్వా సుభాకర్ రెడ్డి కాలనీ లో కొలువుతీరిన గణేశుడు మూడు రోజులపాటు కాలనీవాసుల భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న అనంతరం నిమజ్జన కార్యక్రమం పూర్తి చేయడం జరిగింది. మూడు రోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి, వివిధ రకాల ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, జమ్మలమడుగు శ్రీ వాసవి కోలాట బృందం వారిచే, అదేవిధంగా కాలనీ మహిళలచే కోలాటం కార్యక్రమం, శ్రీ ఆంజనేయ స్వామి భజన మండలి వారిచే తాళాల భజన కార్యక్రమం, చిన్నారుల నృత్యప్రదర్శనలతో అలరించిన అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమం, తదనంతరం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని పూర్తిచేయడం జరిగింది. అనంతరం జరిగిన లడ్డు వేలంలో నిమ్మకాయల శ్రీనివాసులు సహచరుడు జలీల్ ఈశ్వర్ 26 వేలరూపాయకు లడ్డును వేలంలో దక్కించుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు మేళతాళాలతో మైత్రి లేఔట్ లో ఉన్న జలీల్ ఈశ్వర్ గృహానికి లడ్డు ప్రసాదాన్ని ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఈకార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఔత్సాహిక భక్తులకు ఉత్సవ కమిటీ నిర్వాహకులు బహుమతులు అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రశాంతంగా నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించారు.

# రాష్ట్ర ప్రభుత్వం జీవో 85ను వెంటనే రద్దు చేయాలి

బద్వేల్, మేజర్‌న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం జీవో 85ను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వ వైద్య అధికారులు వినయ్ కుమార్, రాజేష్, శ్రీవాణి, ఓబులేసు, సంపత్, సాయి తేజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జీవో ద్వారా మూడు సంవత్సరాల సర్వీస్ లేకుండ నష్టపోతామని అన్నారు ఏపీ రాష్ట్ర ప్రైమరీ హెల్త్ సెంటర్స్ డాక్టర్ అసోసియేషన్ పిలుపుమేరకు తాము నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ జీవో రద్దు చేసే వరకు తాము నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతామన్నారు.కోవిడ్-19లో మా ప్రాణాలను పణంగా పెట్టి వైద్య సేవలను అందించడం జరిగిందన్నారు. ఈ జీవో పెట్టి పి.జి. అవకాశాలను తగ్గించడం అన్యాయం అన్నారు. ప్రభుత్వం తక్షణమే ఈ జీవోను ఉపసంహరించాలన్నారు.

# తేర్నం పల్లెకు నేడు జడ్జి, చంద్రశేఖర్ రెడ్డి

లింగాల మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని తేర్నాంపల్లి గ్రామానికి అధికారుల ఆదేశాల మేరకు పులివెందుల జడ్జి మ్.చంద్రశేఖర్ రెడ్డి బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు ఆ గ్రామానికి వస్తున్నారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆయన వస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఈశ్వరయ్య,ఎంపీడీవో లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య ల నివారణ పోస్టర్ ఆవిష్కరన

## జీవితాన్ని ధైర్యంగా జీవించాలి..

## ఆత్మహత్యల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## డి.ఎస్.పిలిమురళి నాయక్,




పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలోని ఎన్.ఎస్.ఎస్ యూనిట్ వన్ అండ్ టు మరియు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిప్రిన్సిపాల్ డాక్టర్. బి. శ్రీనివాసులులి అధ్యక్షత వహించి మానసిక సమస్యలను అధిగమించి ఆత్మహత్యలు చేసుకొనకుండా ఉండాలని వివరించారు. ఈ సందర్భంగా పులివెందుల డి.ఎస్పి మురళి నాయక్ మాట్లాడుతూ మహాభారతం, రామాయణం, ఇతిహాసాలలోని ఉదాహరణలను తీసుకొని ఆత్మహత్యలను ఎలా అధిగమించాలో వివరించారు. అత్యవసర పరిస్థితులలో సహాయం కొరకు పోలీసులు, స్నేహితులు,కుటుంబ సభ్యులను సంప్రదించే ఫోన్ నంబర్లను కలిగి ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సి.ఐ ఎం.వి రమణ మాట్లాడుతూ వ్యక్తిగత లక్ష్యాలను కలిగి ఉండాలని ఒంటరిగా ఉండకూడదని తెలియజేశారు. లిజన విజ్ఞాన వేదిక జాతీయ సమాచార కార్యదర్శి పి. సనావుల్లాలి మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథం తో సమస్యలను పరిష్కారించుకోవాలని, భారత దేశంలో ఏటా ఎడు లక్షల కంటే ఎక్కువ ఆత్మహత్యలకు పాలుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మస్థైర్యం తో జీవితాన్ని జీవించాలని, ఆత్మహత్య రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విద్యార్థులతో 'ప్రతిజ్ఞ' చేయించారు. ఎన్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్. యు. శ్రీనితలి ఉగ్రవాదము యుద్ధాల కంటే నేడు ఆత్మహత్యలే పెద్ద సమస్యని, ఈ సమస్యపై అత్యవసర దృష్టి పెట్టాలని వివరించారు. చివరిలో వచ్చిన అతిథులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎల్.సుధీర, డాక్టర్. సి.బాల నారాయణ, ఎన్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ ఎన్. శ్రీనివాస్ రెడ్డి, డా.కె. విజయలక్ష్మి ,ఆయుష్ డాక్టర్.రాధిక ,ఓబుళపతి, వాణి, రెడ్డమ్మ, లిఖిత , యస్. యూనస్ ఇతర అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఎన్‌హెచ్ 7 నందు రాస్తారోకో రహదారి దిగ్బంధం




గోపవరం మేజర్‌న్యూస్ : ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి (ఏఐటీయూసీ) ఏరియా కార్యదర్శి పి.వి.రమణ మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని విశాఖ ఉక్కును పరిరక్షించుకోవాలని కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు విశాఖ ఉక్కును కట్టబెట్టే దిశగా ముమ్మరంగా ప్రయత్నం చేసే ఆలోచనను విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా నాయకులు గూడూరు పెంచలయ్య మండల నాయకులు వెంకటయ్య ఓబులేసు గురయ్యా లచ్చమ్మ పెంచలయ్య కిరణ్ సుప్రజా రాజేష్ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ వ్యాన్ ఢీకొని వ్యక్తికి గాయాలు



యర్రగుంట్ల,మేజర్‌న్యూస్: మండలం కదిరేపల్లె క్రాస్ వద్ద ద్విచక్ర వాహనం జీవనజ్యోతి స్కూల్ వ్యాన్ ఢీకొని ద్విచక్ర వాహనదారునికి గాయాలవ్వటంలో, 108కు సమాచారం ఇచ్చి అరగంట అయినా ఇంత వరకు రాలేదని ఆందోళనతో ఆటోలో ప్రొద్దు టూరు ప్రభుత్వ హాస్పిటల్ తరలించిన తోటిప్రయాణికులు.

# దివ్యాంగులకు వెలుగు సంస్థ అండ

### సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : దివ్యాంగులకు వెలుగు సంస్థ అండగా ఉంటుందని వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి తెలియజేశారు. మంగళవారం వెలుగు సంస్థ నందు శ్రవణ యంత్రము,చంకకర్రలు చేతికర్ర ఉపకరణాలను అందజేశారు.మదనపల్లి మండలం,కొండమర్రి పల్లి,బసినికొండ గోవర్ధన్ కాలనీకి చెందిన దివ్యాంగుడైన కాయల రాజశేఖర్ (33)కి శ్రవణ యంత్రము, గుర్రంకొండకు చెందిన దివ్యాంగురాలు చిన్నారి యస్. అనిశా ఫాతిమా (10) అమ్మాయికి చంకకర్రలు బి.కొత్తకోట మండలం, బండారు వారిపల్లి, సీతివారి పల్లిలో నివాసం ఉంటున్న మేకల వెంకట రమణా రెడ్డి అనే వృద్ధుడికి చేతికర్రను వెలుగు ప్రాంగణంలో ఉదయ్ మోహన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి వెలుగు సంస్థ నిర్విరామ కృషి చేస్తుందన్నారు. దివ్యాంగులకు ఏ అవసరం వచ్చినా వెలుగు సంస్థను సంప్రదించాలని పిలుపు నిచ్చారు.

## ఉచిత మోకాలి చికిత్స శిబిరానికి విశేష స్పందన

### - లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి వెల్లడి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ ఐ హాస్పిటల్ నందు జరుగుతున్న ఉచిత మోకాలి చికిత్స శిబిరానికి అనూహ్య స్పందన లభిస్తోంది. మంగళ వారం ఏబిసి ఫౌండేషన్ అధ్యక్షులు, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి పర్యవేక్షణలో కార్యక్రమం కొనసాగింది.ఈ నెల 12వ తేది వరకు కొనసాగే ఈ శిబిరంలో రాజస్థాన్ డాక్టర్ రామ్ మనోహర్ లోహియా ఆరోగ్య జీవన్ సంతన్ సహకారంతో మోకాలి నొప్పి,వెన్నెముఖ నొప్పి, సర్వైకల్ నొప్పికి చికిత్స అందించడం జరుగుతోందని డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి తెలిపారు.ఆదివారం ప్రారంభమైన ఈ శిబిరం గురువారం వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. రోజు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 వరకు, సాయంత్రం 4 నుండి 7 గంటల వరకు ఉచిత సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. శిబిరంలో మోకాలికి ఆపరేషన్,చికిత్స లేకుండా జర్మనీ టెక్నిక్ ద్వారా బ్రేస్ తయారు చేయబడిందన్నారు. ఈ పద్దతిలో చికిత్సను 5 రోజుల పాటు తీసుకొంటే ఉపశమనం ఉంటుందని డాక్టర్ ఇంద్ర పాల్ కసూరియా బిఈఎంఎస్,థెరపిస్ట్ భూపేంద్ర చౌదరి తెలిపారు. ఈ శిబిరానికి వచ్చే వారు ఎక్స్-రే,ఎంఆర్ఐ, రోగ నిర్ధారణకు సంబంధించి వివరాలతో సంప్రదిస్తే మెరు గైన ఫలితాలు పొందవచ్చునని పేర్కొన్నారు. ఇతర వివరాలకు లయన్స్ ఐ హాస్పిటల్,సొసైటీ కాలనీని సంప్రదించాలని కోరారు.

## రైతు పంటలకు రక్షణ కరువాయే

### కాపు కొచ్చిన సజ్జ పంటను నష్టపరచిన అడవి పందులు



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రైతు తన శక్తి యుక్తులను ధారబోసి పంటలు పండించుకుంటూ దేశానికి వెనుకగా నిలుస్తూ ఉన్నప్పటికీ కూడా స్వతంత్రం వచ్చే 75 సంవత్సరాలు గడుస్తూ ఉన్నప్పటికీ రైతులకు పండించే పంటలకు భద్రత కరువయును రాజుగుంట గ్రామానికి చెందిన నాన బాల మనోహర్ తన ఎకరా పొలంలో సజ్జపంట వేసి అహర్నిశల కష్టపడుతూ రాత్రనకా పగలనకా కాపలా కాసుకుంటూ కోతకు కొద్ది రోజులకు వస్తుందనే సమయానికి ఎకరా పంటలో దాదాపు 40 సెంట్లు పైగా పంట నష్టాన్ని కలిగించడం ఆ రైతుకు తీవ్ర నష్టాన్ని చేకూర్చింది ప్రభుత్వానికి అందరూ అన్ని రకాలు డిమాండ్ చేస్తూ ఉంటారు కానీ రైతులకు కావలసిన సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి అనేక రకాల కొన్ని ప్రయోజనాలు కల్పిస్తూ ఉన్నప్పటికీ అవి ప్రజల వద్దకు కూడా చేరడం లేదు అటు అధికారుల లోపము పుష్పటంగా కనిపిస్తుంది నష్టం కలిగిన రైతుకి న్యాయం చేసేది ఎవరు అర్థం కాక ఆ రైతు ఎదురుచూస్తు న్నాడు తనకు జరిగిన నష్టాన్ని సంబం ధిత శాఖ వారికి కూడా అతను తెలియజేయడం జరిగింది ఈ ఒక్క రైతుకి వచ్చిన సమస్య కాదు రైతుల పండించిన పంటలకు రక్షణ కరువైనదని రైతుకు నష్టం జరిగితే నష్టపరిహారం చెల్లించే వారే ముందుకు రావడంలేదని ప్రభుత్వాలు గ్రామస్థాయికి పరిపాలన తీసుకు వచ్చినప్పటికీ కూడా గ్రామాలలో వచ్చిన అధికారులైన కనీసం పంటను సందర్శించి నష్టపరి హారా అంచనా వేయాలి ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ఎన్ని పథకాలు ప్రవేశపెట్టిన రైతు కంట కన్నీరు తుడిచే వారే లేరు రైతుకు సమస్య వచ్చిందంటే ఖచ్చితంగా అధికారులు ముందు ఉండాలి అలా వచ్చిన రోజే రైతుకు న్యాయం జరుగుతుంది తప్ప ఆరోజు రావాలని రైతులు ఎదురుచూస్తున్నారు.

# అంగన్వాడి కేంద్రాలని ఆదర్శంగా తీర్చిదిద్దాలి

### టీచింగ్ బోర్డులు ఏర్పాటు చేయాలి

## అధికారులు, సిబ్బందిని ఆదేశించిన కలెక్టర్ శ్రీధర్ చామకూరి



పెద్దమండ్యం,మేజర్ న్యూస్ : అంగన్వాడి కేంద్రాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత ఐసి డిఎస్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం పెద్దమండెం-1 అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో ఉన్న పిల్లలు ఎంతమంది, నమోదైన గర్భిణీలు, బాలింతలు ఎంతమంది, రక్తహీనత కలిగిన పిల్లలు, మహిళలు ఎంతమంది, అందరికీ పోషకాహారం సక్రమంగా అందిస్తున్నారా, అంగన్వాడీ కేంద్రానికి వస్తున్న కోడిగుడ్లు, వస్తువుల సరఫరా, వాటి నాణ్యత అంశాలపై అంగన్వాడీ సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకుని అందుకు సంబంధించిన రిజిస్టర్లను తనిఖీ చేశారు. పెద్దమండ్యంలోని సదరు అంగన్వాడి సెంటర్ నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. పెద్దమండెం అంగన్వాడి సెంటర్లో టీచింగ్ బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. అనంతరం అంగన్వాడి సెంటర్ పక్కనే ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కూడా ఆయన తనిఖీ చేశారు.పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు ఎంతమంది,పిల్లల సంఖ్య ఎంత అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల లోని ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం పిల్లలతో ముచ్చటించి విద్యలో వారి నైపుణ్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. అక్కడి పిల్లలకు మిఠాయిలు పంచారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేస్తోందని, పిల్లలకు నాణ్యమైన బోధనను అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.అనంతరం పాపేపల్లి పంచాయతీ గుడిసివారిపల్లి ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడీ సెంటరును పరిశీలించారు, గుడిసివారిపల్లి చెరువుకట్ట రోడ్డు వెడల్పు చేయడానికి ప్రతిపదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తాసిల్దారు షహీద్ అహ్మద్,ఎంపీడీవో శ్రీధర్‌రావు, సిడిపిఓ నాగవేణి,సూపర్వైజర్లు కళా వతి, నాజియా బేగం, నాగలక్ష్మి, మండల ఏపిఓ మురళి, జెఈ హరి, హౌసింగ్ ఏఈ సందీప్,ఏపియం శేఖర్ బాబు, పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 20న మండల సర్వసభ్య సమావేశం

బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : మండల సాధారణ సర్వసభ్య సమావేశం శుక్రవారం అనగా ఈనెల20వ తేదీన స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శంకరయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాల అమలు తీరుపై ఈ సమావేశంలో చర్చించనున్నారన్నారు.అదేవిధంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ శాఖలకు సంబంధించి ప్రగతి నివేదికలను సిద్ధం చేసుకొని రావాలన్నారు.ఈ సమావేశానికి మండలంలోని ఎంపీపీ,జడ్పిటిసి,ఎంపిటిసిలు,సర్పంచులు,ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

## పాపేపల్లి ట్రాక్టర్ ప్రమాదం అత్యంత బాధాకరం

### దాసిరిపల్లి జయచంద్రా రెడ్డి



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : పెద్ద మండ్యం మండలం, పాపేపల్లి పంచాయతీ, వినాయక నిమజ్జనం సందర్భం గా చెరువు కట్టపై ట్రాక్టర్ బోల్తా పడిన ప్రమాదంలో మరణించిన మౌలాసాహెబ్ కుమారుడు ఆరవ తరగతి విద్యార్థి అఫ్జల్ మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో సందర్శించి వారి కుటుంబ సభ్యు లకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేసి, మృతి చెందిన అఫ్జల్ దహన సంస్కా రాలకు పదివేల రూపాయలను తంబళ్లపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రా రెడ్డి అందజేశారు. ఇదే ప్రమాదంలో గాయపడి సంజయ్ మదనపల్లి ప్రభుత్వ ఆసు పత్రిలో చికిత్స పొందుతున్నాడగా మంగళవారం పరామర్శించి అతని వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు, ఇదే ప్రమాదంలో గాయపడి మదనపల్లి రామిరెడ్డి హాస్పి టల్లో చికిత్స పొందుతున్న సుభాన్, ఆసిఫ్, అల్తాఫ్, సయ్యద్ ఖాజా సాహెబ్, ఆలీషా,జాఫర్ వల్లిలకు అయ్యే వైద్య ఖర్చులు మొత్తం తానే భరిస్తానని బాధి తులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. బాధితులను పరా మర్శించిన వారిలో సీడ్ మల్లికార్జుననాయుడు, తులసీధర్‌నాయుడు, నాగేష్ రెడ్డి,శ్రీనాథ్ రెడ్డి, నరసింహారెడ్డి, ఎర్రగుడి సురేష్, కె.వి.రమణ, త్యాగరాజు, విశ్వ నాథరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, శంకర రెడ్డి, బాలకృష్ణారెడ్డి, రవి,శ్రీనివాసులు, ఎర్రం రెడ్డి పవన్ కుమార్ రెడ్డి రెడ్డప్ప, పజ్లు, దయ్యాల శ్రీనివాసులు ఉన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంటును పరిరక్షించుకుందాం

### - ఏఐటీయుసి,రైతు సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : ఏఐటియుసి రైతు వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర సమితి పిలుపు మేరకు మదనపల్లి పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డ్ ఎదురుగా ఏఐటియుసి రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కృష్ణప్ప మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంటును అమ్మాలని దురుద్దేశాన్ని విడనాడాలని, స్టీల్ ప్లాంటుకి మరిన్ని గనులు కేటాయించి కాపాడాలని,కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా ఆంధ్రాలో ఉన్నటువంటి ఒకే ఒక భారీ పరిశ్రమ స్టీల్ ప్లాంటుని అమ్మాలని చూస్తే కార్మిక సంఘాలు చూస్తూ ఊరుకోవని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి మురళి, ఏఐ టీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల,ఏఐటియుసి నియోజకవర్గ జాయింట్ సెక్రటరీ షేక్ ముబారక్,ఏఐటియుసి నాయకులు దేవా, రెడ్డప్ప, వ్యవసాయ కార్మిక సంఘం కన్వీనర్ జి.చంద్రశేఖర్,మెకానిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని పూజలో పాల్గొన్న డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లి , మేజర్ న్యూస్

మండలంలోని దప్పేపల్లి గ్రామం, గొల్లపల్లి, వీరారెడ్డి గారి పల్లిలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం నిమజ్జనం కార్యక్రమంలో రాయచూర్ నియోజకవర్గ టిడిపి నాయకుడు మంత్రి సోదరుడు మండిపల్లి డాక్టర్ లక్ష్మిప్రసాద్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జల కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సంధర్భంగా లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజక వర్గ ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ప్రార్థించారు మండలంలోని సమస్యలపై ఆయన ఆరా తీశారు , ఇప్పటికే మండలంలో పలు గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్లు మంజూరు చేయడం జరిగింది త్వరలోనే పనులు ప్రారంభం చేస్తాం ఈ ఐదు సంవత్సరాలలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి చొరవతో గ్రామాలలో మౌలిక సదుపాయాలు గ్రామాలలో త్రాగునీటి సమస్యల పరిష్కారం చేయటమే వారి మొదటి ప్రాధన్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడిపి యువ నాయకుడు యనమల మదనమోహన్ టిడిపి నాయకులు ఉమా మహేశ్వర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి పెద్దరెడ్డయ్య ఓబులేష్ యాదవ్ చిన్న ఓబులేసు పెద్ద ఓబులేసు పాల్గొన్నారు.

## గణనాధుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు జగన్ మోహన్ రాజు



నందలూరు, మేజర్ న్యూస్ నందలూరు మండలం,నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ నందు పర్యటిస్తూ అరవపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని మండపాన్ని సందర్శించి నాలుగో రోజైన మంగళవారం నాడు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్ రాజు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గ్రామస్తులు, స్థానిక నాయ కులు చమర్తి జగన్ మోహన్ రాజుని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జంగంశెట్టి సుబ్బయ్య, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, బిజెపి పార్లమెంట్ యువ నాయకులు చమర్తి మహేష్ రాజు,వినోద్ కుమార్ రాజు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రోగ్రామ్స్ కమిటీ కో- ఆర్డినేటర్ రేవూరి వేణుగోపాల్,పార్లమెంట్ కార్యనిర్వాక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, రాజంపేట మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు, స్థానిక నాయకులు చామంతి పెంచ లయ్య, కానకుర్తి వెంకటయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు నాగరాజు, నాగభూషణం, చెన్నకేశవులు, మధు, శివ, రవితేజ, విజయ్,బూదెల ప్రభాకర్, సుధీర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణన్ నేషనల్ ఎక్సెలెన్స్ అవార్డుకు ఎంపికైన పసుపుల రాజశేఖర్

చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం చిట్వేలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా, ఎన్సిసి అధికారిగా సేవలందిస్తున్న పసుపుల రాజశేఖర్ కి 2024 డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేషనల్ ఎక్సెలెన్స్ అవార్డ్స్‌కు ఎంపికైనట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన స్వతంత్ర భారత రెండవ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 137వ జయంతి సందర్భంగా యువతేజం,కలాం విజన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యాబోధనా, సాహిత్య, సాంస్కృతిక, సమాజ సేవ రంగాలలో విశేషమైన కృషి చేసిన వారికి ఈ జాతీయ స్థాయి అవార్డులను ప్రధానం చేస్తున్నారని తెలియ జేశారు. ఈ అవార్డుకు తనకు విద్యాబోధన, సామాజిక సేవ రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు ఎంపికైనట్లు తెలియజేస్తూ, ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ అవార్డు ప్రధానోత్సవానికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మునిమనవడు సుబ్రహ్మణ్యశర్మ ప్రత్యేక అతిథిగా వస్తున్నారని నిర్వాహకులు తెలియజేశారన్నారు. ఈ అవార్డును రాజశేఖర్ ఈనెల 14వ తారీఖున తిరుపతిలో అందుకోనున్నట్లు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తంరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## ప్రకృతి వ్యవసాయంతో రైతులకు మేలు



చెన్నూరు, మేజర్‌న్యూస్: ప్రకృతి వ్యవసాయంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ప్రకృతి వ్యవసాయ విభాగ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్‌వి ప్రవీణ్ కుమార్ అన్నారు. మండలంలోని బయనపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతు పుల్లయ్య పొలాన్ని మండల వ్యవసాయ అధికారిణి కె.శ్రీదేవి,మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పసుపులో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతులకు వివరించారు.అలాగే చీడపీడలు తట్టుకునే ప్రకృతి వ్యవసాయ పద్ధతులను వాడే విధానాల గురించి సూచించారు. రసాయనిక ఎరువుల వాడకం వల్ల భూసారం తగ్గడంతో పాటు చీడ పీడలు పెరుగుతున్నాయన్నారు. తక్కువ ఖర్చుతో ఇంటి వద్దే జీవన ఎరువులు తయారు చేసుకొని ప్రకృతి వ్యవసాయం సాగించాలన్నారు.పసుపు పంటలో ఘన జీవామృతం,ద్రవ జీవామృతం వాడుకను రైతులకు తెలియజేశారు.ఈ వర్షాభావ పరిస్థితులకు తెగులు సోకే అవకాశం ఉన్నందున జీవామృతము అలాగే పుల్లటి మజ్జిగ వాడకాన్ని గురించి తెలియజే శారు. ప్రకృతి వ్యవసాయ విధానాలను పాటించి రైతులు తమ ఆరోగ్యమైన పంటలను పండించుకోవాల్సిందిగా ఖర్చు తగ్గించుకొని అధిక లాభాలను తీసుకోవాలని రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వెంకటయ్య,గ్రామ వ్యవసాయ సహాయకులు చరణ్ రెడ్డి, మహమ్మద్ రఫీ,పాల్గొన్నారు.

### హెల్త్ సెక్రటరీలను హేళన చేసిన

## చంద్రకళపై చర్యలు తీసుకోవాలి

### - హెల్త్ సెక్రటరీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.లీలావతి డిమాండ్



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తగా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న హెల్త్ అసిస్టెంట్ స్కిల్ల్ విభాగం ప్రొఫెషనలుగా ఇంటర్మీడియట్ తరువాత 2 సంవస్సరాలు హెల్త్ అస్సిస్టెంట్లుగా ట్రైనింగ్ చేసిన హెల్త్ అసిస్టెంట్లను అవమానకరంగా, క్షేత్ర స్థాయిలో పనిచేసే ఫిమేల్ హెల్త్ అసిస్టెంట్లను 5వ క్లాసు చదివినవారని, చదువు లేని వారిని హెల్త్ అసిస్టెంట్లుగా నియమించారని హేళనగా మాట్లాడిన రుయా హాస్పిటల్ హెడ్ నర్స్ చంద్రకళపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ,వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.లీలావతి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ కష్టపడి చదివి క్షేత్రస్థాయిలో తల్లికి బిడ్డకీ సేవాలందిస్తుంటే హెల్త్ అసిస్టెంట్ /ఏఎన్ఎంల గురించి హేళనగా కించపరిచి మల్లాడటం అందరిని మానసిక క్షోభకు గురిచేస్తోందన్నారు.ఈ వీడియో చూసిన ప్రజలు క్షేత్రస్థాయిలో మన దగ్గర ఎలా వైద్య సేవలు ఆమోదిస్తారని,హెల్త్ అసిస్టెంట్లు ఎలా తలెత్తుకుని ఉద్యోగం చేయగలరని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఎన్ఎంలలో కూడా చాలామంది ఏఎన్ఎం ట్రైనింగ్ మరియు జీఎన్ఎం,బీఎస్సీ,ఎంఎస్సీ నర్సింగ్ చేసిన వారు వున్నారని విషయాన్ని ఆమె గుర్తు చేశారు. వారందరికి ప్రభుత్వం న్యాయం చేయాలని,కాని ఇలా అవమానకర సంఘటనలు చోటుచేసువడాన్ని మేము వ్యతిరేకిస్తున్నామని కావున ఉన్నతాధికారులు చంద్రకళపై వెంటనే చర్యలు తీసుకోవాలని సచివాలయ హెల్త్ సెక్రటరీస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా దీనిని ఖండిస్తున్నామన్నారు.భవిష్యత్తులో హెల్త్ డిపార్ట్మెంట్లో పని చేస్తున్నటువంటి ఏఎన్ఎమ్స్,హెల్త్ అసిస్టెంట్లపై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఆమె హెచ్చరించారు.

## లారీ బియ్యంను స్వాధీనం చేసుకున్న పోలీసులు

### రేషన్ బియ్యమా కాదా అని పరిశీలనకు పంపిన రెవెన్యూ అధికారులు



ఖాజీపేట, మేజర్ న్యూస్ అక్రమంగా తరలిస్తున్నారన్న బియ్యం లారీని పోలీసులు స్వాధీనం చేసుకొని.. రెవెన్యూ అధికారులకు అప్పగించారు.. రెవెన్యూ అధికారులు దొరికిన బియ్యమును పరిశీలనకై పంపించిన సంఘటన కాజీపేటలో చోటుచేసుకుంది.. కాజీపేట మండల పరిధిలోని జాతీయ రహదారిపై ఓ లారీలో బియ్యం తరలి వెళుతుంది.. ఈ బియ్యం లారీని కొందరు వ్యక్తులు జాతీయ రహదారిపై అటకాయించి వారితో గొడవకు దిగారు.. అక్కడ పెద్ద ఎత్తున ప్రజలు ఉండడంతో.. విధులు నిర్వహించి ఇంటికి వెళుతున్న కాజీపేట సీఐ మోహన్ పరిశీలించారు.. అక్కడ ఏదో జరిగిందని చూసేందుకు వెళ్లారు.. అయితే అక్కడ లారీలోని బియ్యం విషయమై గొడవ జరుగుతుందన్న విషయం గుర్తించారు.. వెంటనే లారీని స్వాధీ నం చేసుకొని.. గొడవ పడుతున్న వారికి తీవ్రంగా మందలించి అక్కడి నుంచి పంపించారు..

**బియ్యం పై నివేదిక ఇవ్వండి**

పోలీసులు స్వాధీనం చేసుకున్న లారీ లోని బియ్యం రేషన్ డీలర్ల వద్ద నుంచి తీసుకొచ్చిన బియ్యం గా అనుమానిస్తున్నారు ఈ విషయమై పరిశీలించి నివేదిక ఇవ్వాలని తాసిల్దార్ కు సిఐ విజ్ఞప్తి చేశారు.. సీఐ విజ్ఞప్తి మేరకు ఆ బియ్యం సంచుల్లో నుంచి కొద్ది బియ్యం సేకరించి పరిశీలనకు పంపించారు.. పరిశీలనలో డీలర్ల వద్ద నుంచి సేకరించిన బియ్యం అని తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఖాజీపేట సీఐ స్పష్టం చేశారు.

**అడ్డుకున్నది ఎవరు**

జాతీయ రహదారిపై వెళ్తున్న లారీని కొందరు వ్యక్తులు వివిధ వాహనాల్లో వచ్చి లారీని ఆపి గొడవకు దిగారు.. అసలు లారీని ఆపాల్సిన అవసరం వారికి ఏముంది.. లారీలో ఉన్నది చౌకబియమని తెలిస్తే పోలీసులకు లేదా రెవెన్యూ అధికారులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలి.. అంతేకానీ ఇలా జాతీయ రహదారిపై వెంబడించి పట్టుకోవడంపై సర్వాత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.. పట్టుకునే అధికారం వీరికి ఎవరిచ్చారు.. పట్టుకోవాల్సిన అవసరం ఏమి వచ్చింది.. ఇందులో మతలబ్ ఏమిటన్నది అన్నది కాజీపేటలో జోరుగా చర్చ జరుగుతుంది. బియ్యం లారీని ఆపి యజమానితో బేరసారాలు సాగిస్తుండగా సీఐ రావడంతో అంతా తారుమారు అయినట్లు తెలుస్తోంది.. అక్రమ బియ్యం అయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలి కానీ ఇలా వారే రోడ్డుపై లారీ ఆపి ఇలా చేయడం ఏమిటని స్థానికుల్లో తీవ్ర చర్చ జరుగుతుంది.

**బియ్యం రేషన్ బియ్యం**

లారీలో వెళ్తున్న బియ్యం అంతా రేషన్ బియ్యం అని కొంతమంది ప్రజా సంఘం నాయకులు ఆరోపిస్తున్నారు.. మైదుకూరు కు చెందిన ఒక వ్యాపారి డీలర్ల వద్ద నుంచి చౌక బియ్యం కొని పాలిష్ చేసి ఇలా అమ్మడం జరుగుతుందని ఈ బియ్యం పై పూర్తిగా విచారణ జరిపి కారకులో ఆయన ఆ వ్యాపారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా కొంత మంది ప్రజా సంఘం నాయకులు మంగళవారం తాసిల్దార్, ఖాజీపేట సిఐకి వినతి పత్రం అందించారు..

**దొరికిన బియ్యం ఎక్కడివి**

లారీలో వెళ్తున్న బియ్యం ఎక్కడినుంచి వస్తున్నాయి.అసలు అవి రేషన్ బియ్యం కాదా అన్నది.. పరిశీలన తేలాల్సి ఉంది.. వాస్తవంగా లారీలో వెళుతున్న బియ్యం రేషన్ బియ్యం గాని అందరూ అంటున్నారు.. రేషన్ బియ్యంను పాలిష్ చేసి ఇలా సంచుల్లో నింపి తరలించడం జరుగుతోందని. బియ్యం యజమాని చేసే వ్యాపారం ఇదేనని అందరికీ తెలిసిన విషయమేనని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.. అయితే అధికారులు నిజాయితీగా రేషన్ బియ్యం కాదా అని నిగ్గుతెలుస్తారా లేదా వ్యాపారికి అనుకూలంగా నివేదికలు ఇస్తారా అన్నది తేలాల్సి ఉంది.

## ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

ప్రొద్దుటూర్ రూరల్, మేజర్‌న్యూస్: ప్రొద్దుటూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో ర్యాలీ ని మంగళవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుంచి వినాయకనగర్ వం ́కు నిర్వహించారు ఆత్మహత్యల నివారణ గురించి ప్రజలలో అవగాహన పెంపొందించడానికి ర్యాలిని నిర్వహించారు, ఈ ర్యాలీలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ వై.హిమదేవి, ఆర్‌బిఎస్‌కె, ఎన్‌సిడి ప్రాజక్ట్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ బాబు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఆనంద్ బాబు. మానసిక ఆరోగ్య వైద్య అధికారి డాక్టర్ కవిత ప్రసన్న జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమ సభ్యులు ఎస్. రాధికా, కె శిల్ప ,భాస్కర్ , సుమన్ బాబు, పవన్ కుమార్. శ్రీనివాస ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్, సాధన నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా మానసిక వైద్యాధికారి డాక్టర్ కవిత ప్రసన్న మాట్లాడుతూ ఆత్మహత్యల నివారణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావిం చాలన్నారు,



# ప్రజాదర్బార్‌లో ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని రాబోయే రోజులు మళ్ళీ మనవేనని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నివాసంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందులనియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. తమ సమస్యలను చెప్పుకునేందుకు వచ్చిన కార్యకర్తలు, ప్రజలతో ఆయన మమేకమై తమ సమస్యలను సావధానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషిచేస్తామన్నారు. మరి కొంతమంది సమస్యలను సంబంధిత అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి సమస్యను పరిష్కరింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము ఇచ్చిన మాట నిలబెట్టుకోలేకపోతుందని, ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చలేదని ఆయన అన్నారు. మళ్లీ మనకు మంచి రోజులు వస్తాయని ఆయన అన్నారు.

## న్యాక్ సెంటర్ నందు మెగా జాబ్ మేళా నిర్వహణ



జమ్మలమడుగు రూరల్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడప్ మరియు న్యాక్, డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆధ్వర్యంలో మంగళవారం న్యాక్ ట్రైనింగ్ సెంటర్, జమ్మలమడుగు నందు జాబ్ మేళా నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా న్యాక్ ఏ.డి రాకేష్ ఏపీ ఎస్ఎస్ డిసి, ఏడి ఎస్డిఓ మల్లిఖార్జున , సిడాప్ పిఓ పృథ్వీ రాజ్, కంపెనీ ప్రతినిదులు విచ్చేశారు. అనంతరం వీరు మాట్లాడుతు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎందరో నిరుద్యోగ యువతీ యువకులు డిగ్రీలు బీటెక్ చేసి చాలామంది నిరుద్యోగులు ఇండ్లకే పరిమితమై ఉన్నారు అలాంటివారు ఇలాంటి జాబ్ మేళాను ఉపయోగించుకోవాలని తెలిపారు అలాగే, ఇలాంటి 'జాబ్ ఫెయిర్', ప్రతి నెల నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యమానికి ఎయిర్ టెల్, అమరరాజ మరియు రిలయన్స్ రిటైల్స్ సంస్థల అధికారులు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో సీడప్, న్యాక్ మరియు స్కిల్ డెవలప్మెంట్ సిబ్బంది పాల్గొన్నరు. ఈ జాబ్ మేళాకు మొత్తం 78 మంది అభ్యర్థులు హాజరు కాగా అందులో 42 మంది ఎంపిక అయ్యారు.

# నీరు జీవరాసులకు జీవనాధారం

## ప్రిన్సిపల్ తులసమ్మ



కమలాపురం మేజర్ న్యూస్: నీరు ప్రాణం ఉన్న ప్రతి జీవికి జీవనాధారం అని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తులసమ్మ తెలిపారు మంగళవారం స్థానిక అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఏకలవ్య ఫౌండేషన్ మరియు షిర్డీ సాయి ఎలక్ట్రికల్ ఆధ్వర్యంలో నీరు దాని ఉపయోగం అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలో నిర్వహించారు ఇందులో విద్యార్థులు చాలామంది పాల్గొని వారి అభిప్రాయాలను చక్కగా రాసి ఇచ్చారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీరు జీవరాశులకు ప్రాణ ఆధారమన్నారు నీరు లేకపోతే జీవరాసుల మనగడే లేదన్నారు చాలామంది నీరును వృధాగా పారబోస్తున్నారని అది చాలా తప్పు అని నీటిని వృధా చేయకూడదు అన్నారు వర్షాలు వచ్చినప్పుడు నీటిని వృధా చేయకుండా ఒకచోట నిలువ ఉంచే విధంగా చూసుకోవాలన్నారు చెరువులు వంకలు, కాలువలలో నీరు నిలుచున్నప్పుడు ఎలాంటి చెత్త చెదారం వేయకూడదని అందులో ఎన్నో జీవరాసులు ఉంటాయని దాని ద్వారా నీరు కలిసి తమయి జీవరాసులు చనిపోయే అవకాశం ఉందని తెలిపారు ప్రతి విద్యార్థి నీటిని పొదుపుగా వాడుకోవాలని ఆమె తెలిపారు అనంతరం పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో ఏకలవ్య ఫౌండేషన్ వెంకట సుదర్శన్ స్థానిక ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పంట పొలాలను సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి ఐతే నాగేశ్వరరావు



చెన్నూరు మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నూరు 3వ రైతు సేవా కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి ఐతే నాగేశ్వరరావు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఈ పంట నమోదు,ఈ కేవైసీ జరుగుతున్న తీరును పరిశీలించారు. పంట నమోదుకు సెప్టెంబర్ 15 తేదీ గడువు ముగుస్తుందని కావున రైతులు పంట నమోదుకు ఈ కేవైసీని పూర్తి చేసుకోవాలని తెలియ జేశారు. అలాగే చెన్నూరు పరిసర ప్రాంతాల్లో రైతులు సాగుచేస్తున్న వరి,బంతి (చెండుమల్లి) పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ వరిలో సూడోమనస్ లీటరు నీటికి పది గ్రాములు పిచికారి చేయడం వలన పాముపొడ,అగ్గి తెగులు రాకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా రైతులు పురుగుమందులు పిచికారి చేసేటప్పుడు పురుగు ఉధృతి నిర్ణీత తీవ్రతను బట్టి పిచికారీ చేసుకోవాలని ఉదాహరణకు వరిలో ఆకుముడుత కలుగజేసే పురుగు దుబ్బుకి ఒక లార్వా లేదా రెండు పురుగు సోకిన ఆకులు ఉన్నప్పుడు పిచికారి చేయాలనీ లేదంటే పిచికారి చేయనవసరం లేదన్నారు. అనంతరం బంతి వేసిన పొలాన్ని సందర్శించి ట్రైకోడెర్మా పశువుల ఎరువులతో అభివృద్ధి చేసి వేయుట వలన పూలు నాణ్యతతోపాటు సైజు పెరుగుతుందని తెలిపారు. పంటలో సరైన సమయంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భనలో ఆయన వెంట మండల వ్యవసాయ అధికారిని కె.శ్రీదేవి,వ్యవసాయ సహాయకుడు చరణ్ కుమార్ రెడ్డి,రైతులు తదితరులు ఉన్నారు.

## ఎంపీ అవినాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఓతూరు రసూల్

పులివెందుల అర్బన్, మేజర్ న్యూస్: రాష్ట్ర వైఎస్ఆర్సిపి నూర్ భాషా సంఘ అధ్యక్షుడిగా నియమితులైన ఓతూరు రసూల్ మంగళవారం ఎంపీ అవినాష్ రెడ్డి మీ ఆయన నివాసములో కలసి దుష్యాల్వాతో పూలహారంతోసత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో పార్టీలో మళ్లీ పదవిని కట్టపెట్టినందుకు వైయస్ జగన్మోహన్ రెడ్డికి, వైయస్ కుటుంబ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్న అన్నారు. నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు పార్టీ కోసం నూర్ భాషా సంఘీయుల కోసం అహర్నిశలు కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ చైర్మన్ చిన్నప్ప, మాజీ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, జే సి ఎస్ ఇంచార్జిలు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, కౌన్సిలర్ కోడి రమణ, నూర్ భాషా సంఘీయులు, అన్ని మసీదుల మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మాతృ మరణాలను శిశు మరణాలను అరికట్టండి

### వైద్యాధికారి డాక్టర్ ముబీన్



ఖాజీపేట, మేజర్‌న్యూస్ ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రోజున డాక్టర్ ముబీన్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్ సురక్షిత ప్రోగ్రాం నిర్వహించారు. అనంతరం ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ముబీన్ మాట్లాడుతూ మండలం లోని గర్భిణీ స్త్రీలను గుర్తించి 12 వారాలు నమోదు ప్రాధాన్యత గర్భిణీ స్త్రీ లకు తెలియజేయడం ల్యాబ్ పరీక్షలు 102 ,108 వాహనాల ద్వారా సరైన సమయంలో సరైన చికిత్స అందించవలసినదిగా వారు పేర్కొన్నారు . అదేవిధంగా సీజనల్ వ్యాధులు మలేరియా డెంగు వైరల్ ఫీవర్స్ ఫ్రైడే డే డ్రై డే జ్వరాలు వస్తుందని పరిసరాలు పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించవలసినదిగా కోరారు. గవర్నమెంట్ హాస్పిటల్ నందు కాన్పులను పెంచడం, పి.ఎం.ఎస్.ఎం.ఏ గురించి తెలియజేయడము ,పీ.సీ.పీ.ఎన్.డి.టి యాక్ట్ పోషన్ అభియాన్ 2018 మార్చి 8 వ తేదిన ప్రారంభించారు ఈ ప్రోగ్రాం లో భాగంగా అనేమియా (రక్తహీనత ) అడ్లోసెంట్ గర్ల్స్ ఉమెన్స్ రేప్రొడక్టవే వయసు, గ్రోత్ మేసుర్మెంట్ గురించి గురించి, పోషకాహారం గురించి అవగాహన కల్పించడం అయినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముబీన్ ఆరోగ్య విస్తరణ అధికారి బి.నాగభూషణం హెల్త్ సూపర్వైజర్ బి. కృష్ణప్రియ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ స్వర్ణ లత స్టాఫ్ నర్స్ సుప్రజ లావణ్య లక్ష్మి లక్ష్మి కాంతమ్మ, ఫార్మసీ ఆఫీసర్. వి.కేశవయ్య, ల్యాబ్ టెక్నిషియన్. దుర్గాప్రసాద్ ఆరోగ్య కార్యకర్తలు. వై. వెంకటసుబ్బమ్మ బి.సుజాత ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# ఎన్ సిసి, ఎన్ఎస్ఎస్ క్రమశిక్షణకు రెండు కళ్ళు వంటివి

## మహిళ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. సలీం భాష



కడప, మేజర్‌న్యూస్ : మన దేశంలో సుమారు 200 ఆటోనోమౌస్ కాలేజీలు ఉండగా జాతీయస్థాయిలో 31వ స్థానాన్ని, రాష్ట్రస్థాయిలో 7వ స్థానాన్ని పొందడం జరిగిందని కోటిరెడ్డి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి సలీం భాష అన్నారు, స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం ప్రిన్సిపాల్ డాక్టర్ వి సలీం భాష మాట్లాడుతూ ఎన్ సిసి ఎన్ఎస్ఎస్ క్రమశిక్షణకు రెండు కళ్ళు వంటివని అన్నారు, విద్యార్థులకు ఎన్ సిసి ఎన్ఎస్ఎస్ కు సంబంధించిన విషయాలను వివరించారు, ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిటీ 1 ఆఫీసర్ డాక్టర్ జి విజయలక్ష్మి మాట్లాడుతూ మన కళాశాల నుండి ఎన్ఎస్ఎస్ తరపున పార్లమెంట్ సెంట్రల్ హాల్ నందు మన విద్యార్థిని మాట్లాడారని అంతేకాకుండా మొన్న జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భువన అనే విద్యార్థిని పాల్గొనడం జరిగిందని మన కాలేజీలో విద్యార్థినిలు ప్రతిభను చాటడం సంతోషకరమని అన్నారు, అలాగే ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ గా ఉండటం నేను గర్వపడుతున్నానని తెలిపారు, ఎన్ సిసి ఆఫీసర్ బి స్వరూప మాట్లాడుతూ ఎన్ సిసి వలన సమాజంలో మనకు ఉన్న బాధ్యత తెలుస్తుందని అన్నారు, మన కళాశాలలో దాదాపు 150 మంది విద్యార్థులకు అవకాశం ఉందని, ఎన్ సిసి నందు ఏబిసి సర్టిఫికెట్ ఎగ్జామ్స్ ఉంటాయని తెలిపారు, ఈ సర్టిఫికెట్ పొందిన వారికి కాంపిటీషన్ ఎగ్జామ్స్ నందు రిజర్వేషన్ ఉంటుందన్నారు, ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆఫీసర్ డాక్టర్ పి సచిదేవి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ అవిశ్యకతను తెలియజేస్తూ వరల్డ్ సూసైడ్ ప్రెవేంటేషన్ డే అని చిన్నచిన్న కారణాలవల్ల యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇలాంటి వాటిని అరికట్టాలంటే మనం నలుగురిలో కలిసి ఉండాలని ఎయిర్లిన్స్ ఎన్ఎస్ఎస్ బాగా ఉపయోగపడుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ కె ప్రకాష్ నారాయణరెడ్డి, గురు మోహన్ రెడ్డి, టి శ్రీనివాసుల రెడ్డి, వి కుమార్, ఎం నాగ శివాని తదితరులు పాల్గొన్నారు..

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ కరణను ఆపాలి

## సిఐటియు డిమాండ్



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌కు తలమానికంగా ఉన్న విశాఖ ఉక్కు స్టీల్ ప్లాంట్‌కు సంబంధిత గనులు కేటాయించకపోగా. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రైవేటీకరణను నిరసిస్తూ ఈరోజు జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయం వద్ద . సిఐటియు నాయకులు నిరసన తెలిపారు. అనంతరం ఆర్డీవో ఏ.శ్రీనివాసులకి వినతి పత్రం ఇచ్చారు. సిఐటియు నాయకులు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు జి ఏసుదాసు. దాసరి విజయ్‌లు మాట్లాడుతూ. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఒక ఆంధ్రప్రదేశ్‌లోనే విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడం అంటే మీ ప్రభుత్వాన్ని మీరే కూల్చుకుంటున్నారని వారు అన్నారు. ఏపీ 2024 ఎలక్షన్ల క్యాంపెయిన్‌లో దేశ హోం శాఖ మంత్రి బిజెపి నాయకులు అమిత్‌షా స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చెయ్యం ప్లాంట్ కావాల్సిన వనరులు సమకూర్చి స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి మరింత దోహత పడతామని వారు ఏపీ ప్రజలకు మాటిచ్చారు. రెండు దశాబ్దాలు రాష్ట్ర ప్రజలు నిద్ర ఆహారాలు మానేసి ప్రాణ త్యాగాలకు ఒడికట్టి స్టీల్ ప్లాంట్‌ను సాధించుకున్నారు. బిజెపి నాయకులు ఆంధ్రప్రదేశ్ ప్రజల చరిత్ర తెలుసుకొని మసులుకుంటే మీకు పదవులు ఉంటాయి లేదంటే మీకు శంకరగిరి మాన్యాలే అని వారు చురకలు అంటించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తే 20,000 మంది జీవితాలు రోడ్డున పడతాయని అన్నారు. పరోక్షంగా ప్లాంట్ ఆధారంగా లక్షల మందికి జీవనాధారం ఉందని తెలిపారు. 1970లో ప్లాంట్ కోసం ఏపికి చెందిన కేంద్ర మంత్రులు ఎలా అయితే సహకరించారో ఇప్పుడు కూడా అంతకుమించి.ప్లాంట్ కోసం పాటుపడాలని వారు విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రజల సపోర్టుతో ఉంది కనుక కచ్చితంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వైపు ఉండాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు నష్టాల్లో నడుస్తుందని. లేనిపోని నిందలు మోపి తనవారికి కట్టబెట్టాలన్నీ ప్రయత్నం చేస్తుంది. ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్ర ప్రజల కోసం విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నరేంద్ర. శేఖర్. నాగన్న. మున్నా. మోష. భీమా. మన్సూర్. మహ్మద్ హుస్సేన్. సాయి కిరణ్ పాల్గొన్నారు.

# ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం



పులివెందుల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలోని ఎన్.ఎస్.ఎస్ యూనిట్ వన్ అండ్ టు మరియు జల విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్. బి. శ్రీనివాసులు అధ్యక్షత వహించి మానసిక సమస్యలను అధిగమించి ఆత్మహత్యలు చేసుకొనకుండా ఉండాలని వివరించారు. పులివెందుల డి.ఎస్పి మురళి నాయక్ మహాభారతం, రామాయణం,ఇతిహాసాలలోని ఉదాహరణలను తీసుకొని ఆత్మహత్యలను ఎలా అధిగమించాలో వివరించారు. అత్యవసర పరిస్థితులలో సహాయం కొరకు పోలీసులు. స్నేహితులు,కుటుంబ సభ్యులను సంప్రదించే ఫోన్ నంబర్లను కలిగి ఉండాలని వివరించారు. సి.ఐ ఎం.వి రమణ మాట్లాడుతూ వ్యక్తిగత లక్ష్యాలను కలిగి ఉండాలని ఒంటరిగా ఉండకూడదని తెలియజేశారు. జల విజ్ఞాన వేదిక కోఆర్డినేటర్ నసపుల్ల గారు వివరిస్తూ శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంచుకొని సమస్యలను విశ్లేషించి చూడాలని,భారత దేశంలో ఏటా రెండు లక్షల కంటే ఎక్కువ మంది ఆత్మహత్యలు ద్వారా మరణిస్తున్నారని తెలియజేశారు. ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్. యు. శ్రీనిత ఉగ్రవాదము యుద్ధాల కంటే నేడు ఆత్మహత్యలే సమస్యని, ఈ సమస్యపై అత్యవసర దృష్టి పెట్టాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎల్ .సుధీర, డాక్టర్. సి.బాల నారాయణ, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ ఎన్. శ్రీనివాస్ రెడ్డి, డా.కె. విజయలక్ష్మి ,ఆయుష్ డాక్టర్.రాధిక ,ఓబుళపతి, వాణి, రెడ్డమ్మ ,లిఖిత ఇతర అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## జన సైనికుడు మృతి



పోరుమామిళ్ల,మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీలో నివాసం ఉంటున్న జనసేన సభ్యత్వం తీసుకున్న జన సైనికుడు లక్కే పోలయ్య మృతి చెందారు మృతదేహానికి జనసేన నాయకులు శీలంశెట్టి లక్ష్మయ్య,నగిరి రమణయ్య, టిడిపి నేతలు తిరుమల శెట్టి సుబ్బారావు, గాజుల వెంకటసుబ్బయ్య, రమణయ్యలు పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఊపందుకున్న లడ్డు వేలంపాట



తొండూరు, మేజర్‌న్యూస్: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయకుడి విగ్రహం వద్ద పూజలు అందుకున్న లడ్డూ ప్రసాదంను గ్రామస్తులు ఒకరిమించి ఒకరు వేలంను పాడారు. నిమజ్జనం సందర్భంగా ఈరోజు నిర్వహించిన వేలం పాటల్లో భక్తులు అధిక ధరలకు పాడారు. తొండూరు మండల గంగాదేవిపల్లె గ్రామంలో చావిడి దగ్గర ఉన్న వినాయక విగ్రహ మండపంలో లడ్డూ వేలంపాట నిర్వహించారు. రూ. 01నుంచి వేలం మొదలు కాగా గంగాదేవి పల్లె గ్రామానికి చెందిన డి.జయచంద్ర రెడ్డి రూ. 40, 500 సొంతం చేసుకున్నాడు. లడ్డూను వినాయక కమిటీ చేతుల మీదుగా అందజేశారు.

## వైభవంగా పూజలు అందుకుంటున్న అభయ విఘ్నేశ్వర స్వామి



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం వద్ద శ్రీ అభయ విఘ్నేశ్వర స్వామి ఉత్సవాలు నాలుగు రోజులు వైభవంగా విశేష పూజలు అందుకుంటున్నారు . భరతనాట్యము పలు సాంస్కృతిక కార్యక్రమాలు భజనలు నిర్వహించారు. నేడు బ్రహ్మంసాగర్ లో నిమజ్జనం అన్నదానం కార్యక్రమం ఉంటుందని భక్తులందరూ పాల్గొని స్వామి కృపకు పాత్రులు గణేష్ ఉత్సవ కమిటీ కోరారు.

# కుప్పాల వెంకట సుబ్బరాయుడు భౌతికగాయని నివాళులు అర్పించిన ఎంపి



పులివెందుల మేజర్‌న్యూస్: : పులివెందుల పట్టణ పరిధిలోని లక్ష్మీ థియేటర్ సమీపాన ఉన్న ఎంఆర్ఎఫ్ టైర్స్ షోరూమ్ యజమాని కుప్పాల వెంకట సుబ్బరాయుడు అనారోగ్యంతో మృతి చెందిన సంఘటన చోటు చేసుకోవడం జరిగింది. వివరాలకు ఆదివారం ఉదయం తెల్లవారుజామున ఐదు గంటలకు ఎంఆర్ఎఫ్ టైర్స్ యాజమాని, గతంలో మాజీ పులివెందుల పంచాయతీ మేంబరు,యూరో కిడ్స్ చైర్మన్ అయినా కుప్పాల వెంకట సుబ్బరాయుడు హైదరాబాద్ హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటూ స్వర్గస్తులైనారు. ఈ విషయాన్ని ఎంపీ తెలుసుకొని వెంకట సుబ్బరాయుడు భౌతిక గాయానికి నివాళులు అర్పిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పులివెందుల పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, బలిజ సంఘ అధ్యక్షుడు గూడూరు ప్రసాద్, బలిజ సంగీయులు శ్రీరామ్ సుబ్బయ్య, జిసిఎస్ ఇంచార్జ్ చంద్రమౌళి పార్లపల్లి కిషోర్, బండల మురళి మరియు కుప్పాల కుటుంబ సభ్యులు నివాళులు అర్పించారు.

# సైబర్ నేరగాళ్ల బారిన పడొద్దు



తొండూరు, మేజర్‌న్యూస్ : సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తొండూరు ఎస్ఐ పెద్ద ఓబన్న తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లలో విలేకర్ల సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ స్మార్ట్ ఫోన్ల వినియోగం పెరుగు తున్న కొద్ది సైబర్ నేరాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కువగా సైబర్ మోసాలకు సాధారణ ప్రజలు గురవుతున్నా రని, ఆకర్షణీయ ఆఫర్ల వల వేసి సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగిస్తున్నారని తెలిపారు. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా తీసుకో వలసిన జాగ్రత్తలు వివరించారు. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరగాళ్లు ఎన్నో రకాలు గా అమాయక ప్రజల నగదును దోచుకుంటు న్నారని అన్నారు. విద్యార్థినిలు మార్ఫింగ్ ఫోటోలు, వీడియోలు,ఆన్‌లైన్ చాటింగ్‌ల మో సాలగు గురవుతున్నారన్నారు. నిరుద్యోగులు లోన్‌యాప్‌ల బారిన పడుతున్నారన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నార్ను సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ తమ బంధువులు,స్నేహితులు,అప్రమత్తంగా ఉం డేలా అవగాహన కల్పిస్తూ బాధ్యతగా మెల గాలని సూచించారు.

# ఫ్లోరల్ అరేంజ్మెంట్ , ఫ్లోరల్ జువెలరీ పై సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభం

## ప్రిన్సిపాల్ డాక్టర్ వి. సలీం భాష



కడప మేజర్‌న్యూస్ : విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలను నేర్చుకుని భవిష్యత్తులో స్టార్ట్ అఫ్ ఏర్పరచుకొని వారి సొంత కాళ్లైనే నిలబడాలని ఎస్ కేఆర్,ఎస్ కేఆర్ కోటిరెడ్డి గవర్నమెంట్ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి సలీం భాష అన్నారు, మంగళవారం కోటిరెడ్డి మహిళ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ అఫ్ బోటనీ మరియు హార్టికల్చర్ ఆధ్వర్యంలో ఫ్లోరల్ అరేంజ్మెంట్, ఫ్లోరర్ జువెలరీ పైన సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభించిన ప్రిన్సిపాల్ డాక్టర్ సలీం భాష, ప్రతి విద్యార్థి చదువుకు ఎంత ప్రాధాన్యత ఇస్తారో, నైపుణ్యాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు, భవిష్యత్తులో ఉపయోగపడతాయని తెలిపారు, అనంతరం బోటని హెడ్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కడప కోటిరెడ్డి మహిళా డిగ్రీ కళాశాలలో ఫ్లోరల్ అరేంజ్మెంట్, ఫ్లోరల్ జువెలరీ పై సర్టిఫికెట్ స్పోర్ట్స్ ప్రారంభించడం సంతోషకరమైన విషయం అన్నారు, విద్యార్థులు చదువుతోపాటు ఇలా నైపుణ్యాల పైన దృష్టి పెట్టాలన్నారు, ఈ సర్టిఫికెట్ కోర్స్ వలన బొకేలను తయారు చేయడం, అందమైన ప్రత్యేకమైన పూలదండలను పుష్పాల అమరికలను, వేనిలను తయారు చేయడం ప్రత్యేకమైన అలంకరణమైన వస్తువులను పూలతో తయారు చేయడం, పుష్పాల నుండి సుగంధ ద్రవ్యాలను వేరు చేయడం హాండ్స్ ఆన్ ట్రైనింగ్ ద్వారా విద్యార్థులకు నేర్పించడం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సివి కృష్ణవేణి, బోటనీ అధ్యాపకులు నాగరత్నమ్మ, అనురాధ, ఆర్టికల్చర్ అధ్యాపకులు శాలెం, ఎన్.ఆర్.సి కోఆర్డినేటర్ డాక్టర్ ఎల్ రాజమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ప్రతి రైతు ఈకేవైసీ తప్పనిసరి

## సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి



వల్లూరు మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తోలగంగనపల్లి రైతు సేవ కేంద్రం లో ఈ పంట ఈకేవైసీ కార్యక్రమాన్ని మంగళవారం మండల వ్యవసాయ అధికారి సాయి జ్యోతితో కలిసి పరిశీలించిన కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి, అనంతరం వారు మాట్లాడుతూ వల్లూరు మండలంలో ఖరీఫ్ 2024 పంట కాలానికి ఇప్పటివరకు 4769 ఎకరాలు మండల వ్యాప్తంగా వరి మినుము పత్తి మొదలగు పంటలు సాగు చేయడం జరిగిందన్నారు, ఇప్పటివరకు 1628 మంది రైతులకు గాను 4769 ఎకరాల పంట నమోదు చేయడం, 832 మందికి ఈకేవైసీ చేయడం జరిగిందన్నారు, వల్లూరు మండలంలో ఇంకా ఎవరైనా ఈకేవైసీ చేయించుకొని రైతులు ఉన్నట్లయితే త్వరగా మీ రైతు సేవా కేంద్రంలో కి ఉన్న అగ్రికల్చర్ అసిస్టెంట్ దగ్గర పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు, అలాగే జీకేవైసీ కూడా చేయించుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో తోలగంగనపల్లి అగ్రికల్చర్ అసిస్టెంట్ ఇంద్రజ, రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆకుతోటపల్లిలో లక్ష ఇరవై వేలు పలికిన వినాయకుని లడ్డు



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండల పరిధి లోని ఆకుతోటి పల్లి గ్రామంలో గ్రామస్తులంద రూ కలిసి వినాయకుని విగ్రహం ఏర్పాటు చేశారు మూడు రోజులపాటు విశేష పూజలు అందుకున్న వినాయకుడు చివరి రోజున నిమజ్జనం సందర్భంగా యువకులు రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేసుకుంటూ సందడి చేశారు సాంస్కృతి కార్యక్రమాలు డీజే పాటలతో వినాయకుని వీధులలో ఊరేగింపు చేశారు వినాయకుని మంటపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం మంటపం వద్ద మూడు రోజులు పాటు విశేష పూజలు అందుకున్న వినాయకుని లడ్డును వేలంపాట నిర్వహించారు ఈ వేలం పాటలో బోవిళ్ల ఎరికల్ రెడ్డి కుమారుడు బోవిళ్ళ లక్ష్మీనరసారెడ్డి పాల్గొని లక్ష ఇరవై వేల రూపాయలకు లడ్డును దక్కించుకున్నారు కుమారుడు బోవిళ్ళ నరసింహారెడ్డి యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, బోవిళ్ళ లక్షారెడ్డి ఆడిటర్ ఇన్ ఎంప్లాయ్ ప్రొవిడెంట్, తదితరులు కుటుంబ సమేతంగా పాల్గొని లడ్డును దక్కించుకున్నారు అనంతరం గ్రామస్తులు సందడి చేస్తూ వినాయకుని నిమజ్జనానికి ఊరేగింపుగా సిద్ధవటం లోని పెన్నా నదికి తీసుకెళ్లారని గణేష్ కమిటీ సభ్యులు తెలిపారు.

# నూతనంగా డేటాబేస్ కంప్యూటర్స్ కోర్స్ స్టాటీస్టిక్స్ ఆన్సర్స్ కోర్స్ ప్రారంభం

## ప్రిన్సిపాల్ డాక్టర్ వి. సలీం భాష




కడప, మేజర్‌న్యూస్ : ఎడ్యుకేషన్ వరల్డ్ ఇండియా హయ్యర్ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్ సర్వే 2024-2025 కు సంబంధించి జాతీయస్థాయి కాలేజీలలో 31వ ర్యాంక్, రాష్ట్రంలో ఉన్నటువంటి మొత్తం అటానమాస్ కాలేజీలలో 7వ ర్యాంక్ రావడం, రాయలసీమలో ఉండే మహిళా కళాశాలలో ఇటువంటి ర్యాంక్ వచ్చిన ఏకైక కళాశాల కావడం గర్వ కారణమని కోటిరెడ్డి ప్రభుత్వ మహిళ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.సలీం భాష అన్నారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేశం లోనే మన కాలేజీ గురించి మంచి ప్రశంసం రావడానికి కారణం అధ్యాపక అధ్యా పకేతర బృందం అని వారిని అభినందించారు, భవిష్యత్తులో ఇంకా మన కాలేజీ నుంచి మంచి ర్యాంకులు పొందడానికి సాయి శక్తుల కృషి చేస్తామన్నారు, అలాగే కళాశాలలో 2024-2025 సంవత్సరంకు నూతన డేటా బేస్ కంప్యూటర్స్ కోర్స్ స్టాటీ స్టిక్స్ ఆన్సర్స్ కోర్సులు కూడా ప్రారంభమయ్యాయని తెలిపారు, విద్యార్థిలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని అందులో చేరాలని కోరారు, అడ్మిషన్స్ థర్డ్ కౌన్సిలింగ్ రిజిస్ట్రేషన్ ఈనెల 10 నుండి 11వ తేదీ వరకు రోజు రిజిస్ట్రేషన్ ఒక్క రోజు మాత్రమే ఉంటుందని తెలిపారు..

# 33 మంది ప్రాణత్యాగాలతో నిర్మితమైన విశాఖ ఉక్కును ప్రభుత్వ ఆధీనంలో నడపాలి

## ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శులు చంద్రశేఖర్ డిమాండ్



కమలాపురం మేజర్‌న్యూస్ : విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమర్థించుకోవడం తెలుగు ప్రజల మనోభావాలను తాకట్టు పెట్టడమేనని ఏఐటీయూసీ ఏరియా అధ్యక్ష కార్యదర్శులు డి రాణి పి చంద్రశేఖర్ లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం నాడు స్థానిక కమలాపురంలోని తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్‌కు ఏఐటియుసి, ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖపట్నం స్టీల్ప్లాంట్ పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారిందనీ తెలిపారు. రోజురోజుకీ పరిస్థితి దిగజారిందనీ. మూడు బ్లాస్ట్ ఫర్నేష్ లో గతంలో ఒక బ్లాస్ట్ ఫర్నేష్ మూతపడగా ఇప్పుడు మరో బ్లాస్ట్ ఫర్నేష్ను కూడా మూసేశారు. విశాఖ స్టీల్ ఉత్పత్తి సామర్థ్యం సాలీనా 73 లక్షల టన్నులు ఉండగా గత సంవత్సరం 45 లక్షలు మాత్రమే ఉత్పత్తి చేశారు. ఈసంవత్సరం ఇంకా తగ్గిపోతుంది. గత సంవత్సరం రోజుకు రూ. 10 కోట్లు నష్టం రాగా, నేడు రోజుకు రూ. 15 కోట్లు చొప్పున నష్టం వస్తున్నదని తెలిపారు. విశాఖ స్టీల్ దేశంలోనే నాణ్యమైనది. డిమాండ్ ఎక్కువగా ఉన్న స్టీల్. కావాలనే ఉత్పత్తి తగ్గించి కేంద్ర బీజేపీ విశాఖ స్టీల్ను నష్టాల్లోకి నెట్టి ప్రైవేటు అప్పగించాలని కుట్ర చేస్తున్నదని తెలిపారు. మరోవైపున ఉద్యోగులను తొలగించడానికి విఆర్ఎస్ పథకానికి రూ.1210 కోట్లు యాజమాన్యం మంజూరు చేసింది. కార్మికులకు జీతాలు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ కార్మికులను బయటకు గెంటివేయడానికి మాత్రం డబ్బులున్నాయ అని ప్రశ్నించారు. కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, అధికారులకు జీతాలు చెల్లించకుండా ఉన్న హక్కులన్నీ లాగివేస్తూ కేంద్ర ప్రభుత్వం ముప్పేట దాడి సాగిస్తున్నది. నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ను కేంద్ర స్టీల్ మంత్రి కుమారస్వామి, సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ స్టీల్ప్లాంట్ను సందర్శించారు. విశాఖ స్టీల్ప్లాంట్ దేశంలోనే అత్యుత్తమ స్టీల్ ప్లాంట్ని కొనియాడారు. 45 రోజుల్లో విశాఖపట్నం స్టీల్ప్లాంట్ను రక్షించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తానని, మోడీ గారిని ఒప్పించి విశాఖ స్టీల్ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో నడిపిస్తామని ప్రకటించారు. నేటికి రెండు మాసాలు దాటినా కేంద్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ను సమర్ధవంతంగా నడపడానికి ఎటువంటి చర్యలు చేపట్టకపోగా ప్లాంటు నాశనం చేయడానికి అన్నిప్రయత్నాలు ముమ్మరం చేసిందని కోకింగ్ కోల్ పక్కనే ఉన్న గంగవరం పోర్టులో నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్లోకి రానివ్వడం లేదు. సెయిల్లో విలీనం చేయడానికిగానీ, సొంత గనులు సమకూర్చడానికిగానీ వర్కింగ్ క్యాపిటల్కు బ్యాంకులు హామీనివ్వడానికిగానీ ఎన్.ఎం.డి.సి. నుండి కొంత కాలం ఇనప ఖనిజాన్ని విశాఖపట్నం స్టీల్ ప్లాంట్కు అప్పుగా ఇవ్వడానికి గానీ ఎటువంటి చర్యలు చేపట్టలేదనారు .విశాఖ స్టీల్ ప్లాంట్ పుట్టినప్పటి నుండి కేంద్రప్రభుత్వం పెట్టిన పెట్టుబడి కేవలం రూ.9 వేల కోట్లు మాత్రమే. కానీ విశాఖ స్టీల్ ప్లాంట్ ఇప్పటి వరకూ పన్నులు, డివిడెండ్ల రూపంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రూ.58 వేల కోట్లు పైగా చెల్లించిందనారు. రాష్ట్రంలో అతి పెద్ద భారీపరిశ్రమ. రైతులు 20 వేల ఎకరాల భూమిలిచ్చి త్యాగంచేశారు. 32 మంది ప్రాణాల బలిదానంతో ఆంధ్రప్రదేశ్ ప్రజలు విశాఖ స్టీల్ను సాధించుకున్నారు. 2024 పార్లమెంట్ ఎన్నికలముందు ప్రైవేటీకరణ చేయాలని టెండర్లు కూడా పూర్తి చేసిన నగర్నార్ (చత్తీస్గఢ్) ను ప్రైవేటీకరణ చేయడం లేదని అమిత్ ప్రకటించారు. ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయించిన తెలంగాణాలోని సింగరేణి కోల్ను ప్రైవేటీకరణ చేయబోమని ప్రధాని మోడీ స్వయంగా ప్రకటించారు. మరి ఆంధ్రప్రదేశ్లోని విశాఖ స్టీల్ ప్లాంట్ పట్ల ఎందుకు వివక్ష? ఆంధ్రప్రదేశ్ను విడగొట్టి ప్రత్యేక హెూదా లేకుండా చేసి, ఉన్న ఏకైక భారీ పరిశ్రమను విదేశీ కంపెనీలకు అమ్ముకోవడం ఏమి దేశభక్తి? అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి నాగేశ్వరరావు మండల కార్యదర్శి వంప్రసాద్ ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి అమ్ములు ఏఐటీయూసీ ఏరియా కార్యవర్గ సభ్యులు భారతి నాగలక్ష్మి తులసి డి డి కె ఎస్ నాయకులు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు అన్ని చర్యలు ఎస్సై మధుసూదన్ రెడ్డి



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలాగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని పెండ్లిమర్రి ఎస్సై మధుసూదన్ రెడ్డి తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా నిమజ్జనానికి దాదాపు28 విగ్రహాలు మిగిలి ఉన్నాయని వాటిని బుధవారం కడప కేసీ కెనాల్ కాల్వలో నిమజ్జనం చేయడం జరుగుతుందని తెలియజేశారు పండుగను ప్రశాంతంగా జరిగే విధంగా ప్రజలకు కూడా పోలీసులకు సహకరించారని వారికి కూడా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు

# హై రిస్క్ గర్భవతులను గుర్తించండి

## డాక్టర్ జావలి ప్రసూన



కమలాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని హైరిస్క్ గర్భవతులను గుర్తించాలని పెద్ద చెప్పలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ జావలి ప్రసన్న తెలిపారు. మంగళవారం నాడు రెండవ రోజు పెద్ద చెప్పలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ప్రధాన ప్రధాన మంత్రి మాతృత్వ అభియాన్ సురక్షిత ప్రోగ్రామ్ డాక్టర్. పి. జావలి ప్రసూన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మండలం లోని లోని గర్భిణీ స్త్రీలను గుర్తించి 12 వీక్స్ (వారాలు) నమప్రాధాన్యత గర్భిణీ స్త్రీలకు తెలియజేయడం ల్యాబ్ పరీక్షలు 102, 108 వాహనాల ద్వారా సరైన సమయంలో సరైన చికిత్స అందించవలసినదిగా సిబ్బందికి తెలియజేశారు .అదేవిధంగా సీజనల్ వ్యాధులు మలేరియా డెంగు వైరల్ ఫీవర్స్ ఫ్రైడే డే డ్రై డే జ్వరాలు వస్తుందని పరిసరాలు పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించవలసినదిగా తెలిపారు .గవర్నమెంట్ హాస్పిటల్ నందు కాన్పులను పెంచడం, పిఎంఎస్ఏఎం గురించి తెలియజేయడము ,%ాజూ%ఎన్ డి టి యాక్ట్ పోషన్ అభియాన్ 2018 మార్చి 8 వ తేదిన ప్రారంభించారు ఈ ప్రోగ్రాం లో భాగంగా అనేమియా (రక్తహినత) అడ్లోసెంట్ గర్ల్స్ ఉమెన్స్ రేప్రొడక్టవే వయసు, గ్రోత్ మేసుర్మెంట్ గురించి, పోషకాహారం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 12న వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం

కమలాపురం మేజర్‌న్యూస్ కమలాపురం మండలంలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులకు 12వ తేదీన సమావేశం. నిర్వహిస్తున్నామని వ్యాయామ ఉపాధ్యాయుడు ఎల్ ఏ సునీల్ తెలిపారు మంగళవారం ఆయన మాట్లాడుతూ కమలాపురం మండలంలో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులకు పెద్ద చెప్పలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 12వ తారీఖున ఉదయం 10 గంటలకు కబడ్డీ, వాలీబాల్, సెటిల్ బ్యాట్మెంటన్, కోకో, చెస్, యోగల పై సమావేశం ఉంటుంది కావున వ్యాయామ ఉపాధ్యాయులందరూ ఈ సమావేశంలో పాల్గొనవలసిందిగా ఆయన తెలిపారు.